వాయిస్ ఆఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
VOICE OF PRAJALU
TGTEL/25/A2649
తెలుగు దినపత్రిక
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
బుధవారం, మార్చి 25, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## హైదరాబాద్‌లో భారీ వర్షం.. రోడ్లపై నిలిచిన నీరు




హైదరాబాద్ నగరంలో పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులు, ఉరుములతో కూడిన భారీ వర్షంతో నగరం తడిసిముద్దయింది. మియాపూర్, కూకట్‌పల్లి, చందానగర్, జగద్గిరిగుట్ట సూరారం, కొంపల్లి, సుచిత్ర, దుండిగల్, గండిమైసమ్మ, బౌరంపేట్, బహదూర్‌పల్లి, చింతల్, షాపూర్ నగర్, బాలానగర్, గాజులరామారం, సికింద్రాబాద్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, అమీర్‌పేట, కూకట్‌పల్లి, ఆల్విన్ కాలనీ, బాలాజీనగర్, బేగంబజార్, కోఠి, ఆబిడ్స్, నాంపల్లి, లిబర్టీ, హిమయత్ నగర్, లక్డీకాపూల్ తదితర ప్రాంతాల్లో వర్షం పడింది. మణికొండలో వడగళ్ల వాన పడింది. భారీ వర్షం కారణంగా పలుచోట్ల రహదారులు నీటితో నిండిపోయాయి.

# నియోజకవర్గాల పునర్విభజనకు తొలి అడుగు

### 2011 జనాభా లెక్కలతోనే ప్రక్రియ ప్రారంభం

- అసెంబ్లీ సీట్లు 119 నుంచి 182కు పెరుగుదల
- లోక్‌సభ స్థానాలు 17 నుంచి 26కు విస్తరణ
- ఒక నియోజకవర్గం ఒకే జిల్లా పరిధిలోకి
- మహిళలకు 33% రిజర్వేషన్ అమలు అవకాశాలు
- పట్టణాల్లో కొత్త నియోజకవర్గాలకు అధిక ప్రాధాన్యం




న్యూఢిల్లీ: ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియకు రాష్ట్రంలో తొలి అడుగు పడింది. ఈ ప్రక్రియ అమల్లోకి వస్తే రాజకీయంగా కొత్త అవకాశాలు పెరగనున్నాయి. 2027 జనాభా లెక్కలు ఆలస్యమయ్యే పరిస్థితులు ఉండటంతో, 2011 జనాభా లెక్కల ఆధారంగానే పునర్విభజన చేపట్టే దిశగా చర్యలు వేగం పుంజుకున్నాయి. కేంద్రం నిర్ణయించినట్లు సీట్లను 50 శాతం పెంచే ప్రతిపాదన అమల్లోకి వస్తే, ప్రస్తుతం ఉన్న 119 అసెంబ్లీ స్థానాలు 182కు చేరే అవకాశం ఉంది. ఇదే విధంగా లోక్‌సభ స్థానాలు 17 నుంచి 26కు పెరగనున్నాయి. ప్రతి లోక్‌సభ స్థానానికి 7 అసెంబ్లీ నియోజకవర్గాల నిష్పత్తి ఆధారంగా ఈ సంఖ్య ఖరారయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. వచ్చే ఎన్నికల నుంచే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్న ప్రతిపాదనల నేపథ్యంలో, సుమారు 60 అసెంబ్లీ, 9 లోక్‌సభ స్థానాలు మహిళలకు కేటాయించే అవకాశం ఉంది. ఈ స్థానాల ఎంపిక విధానంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. పునర్విభజనలో కీలక మార్పుగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం ఒకే జిల్లా పరిధిలో ఉండేలా రూపొందించనున్నారు. ప్రస్తుతం ఉన్నట్లుగా ఒక నియోజకవర్గం రెండు లేదా మూడు

(మిగతా 2వ పేజీలో)



## అదో తప్పుడు చార్జిషీటు

### ఫార్ములాఈ కేసు లొట్టపీసే: కేటీఆర్

- హామీల నుంచి దృష్టి మళ్లించే ప్రయత్నమని ఆరోపణ
- మూసీ ప్రాజెక్టుకు సరైన ప్రణాళిక లేదని విమర్శ
- చట్టం ప్రకారమే డీలిమిటేషన్ జరగాలన్న డిమాండ్

హైదరాబాద్: ఫార్ములాఈ రేస్ కేసులో దాఖలైన చార్జిషీటు పూర్తిగా తప్పుడు ఆధారాలతో రూపొందించబడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. అసెంబ్లీలో ఆరు హామీలకు చట్టబద్ధత కల్పించాలన్న డిమాండ్‌పై బీఆర్ఎస్ తెస్తున్న ప్రైవేటు సభ్యుల బిల్లుపై ప్రజల దృష్టి మళ్లించేందుకే ఈ కేసును మళ్లీ తెరపైకి తీసుకొచ్చారని ఆయన ఆరోపించారు. శాసనసభలో జరిగిన అనౌపచారిక సమావేశంలో మాట్లాడిన ఆయన, ఫార్ములాఈ అంశాన్ని ప్రభుత్వం అతిశయోక్తులతో పెద్దదిగా చూపుతోందన్నారు. తెలంగాణ నుంచి పంపిన నిధులు రూ.45 కోట్లేనని, అయితే వాటిని వందల కోట్లుగా చూపిస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. ఆ నిధులు ఇప్పటికీ భద్రంగా ఉన్నాయని, వాటిని ఎందుకు తిరిగి రప్పించడం లేదని ప్రశ్నించారు. ఈ కేసులో అనుచిత లబ్ధి పొందిన వారి పేర్లు చార్జిషీటులో లేకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. ప్రభుత్వం చేస్తున్న

(మిగతా 2వ పేజీలో)



## డీలిమిటేషన్‌తో ఉత్తరాదికి లాభం.. దక్షిణాదికి నష్టం: సీఎం రేవంత్

- 4 రాష్ట్రాల సీట్లతోనే కేంద్రంలో అధికారం సాధ్యమని వ్యాఖ్య
- ఎంపీ సీట్ల పెంపుపై సమానత్వం పాటించాలన్న డిమాండ్
- దక్షిణ రాష్ట్రాల ప్రయోజనాలను కేంద్రం విస్మరిస్తోందని ఆరోపణ
- 'ఫైనల్ దెబ్బ'గా 50 శాతం పెంపు.. తీవ్ర విమర్శలు
- అన్ని పార్టీలతో చర్చల తర్వాతే నిర్ణయం తీసుకోవాలని సూచన

న్యూఢిల్లీ: దేశంలో ఎంపీ సీట్లను 50 శాతం పెంచే ప్రక్రియ వెనుక కుట్ర దాగి ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో జరిగిన ఒక టీవీ చర్చలో ఆయన మాట్లాడుతూ, జనాభా ఆధారంగా సీట్ల పెంపు జరిగితే దక్షిణ భారత రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య ఎంపీ స్థానాల్లో వ్యత్యాసం ఉందని, అదే నిష్పత్తిలో సీట్ల పెంపు జరగాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలను పక్కన పెట్టి, ఉత్తరాది రాష్ట్రాలకు అనుకూలంగా ఉన్నాయని ఆరోపించారు. ఈ విధంగా సీట్ల పెంపు అమలు అయితే ఉత్తర భారతంలోని కొన్ని రాష్ట్రాలకే అధిక ప్రాధాన్యం లభిస్తుందని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, బిహార్ రాష్ట్రాల్లో సీట్లు గణనీయంగా పెరగడం వల్ల, ఆ రాష్ట్రాల ఎంపీ సీట్లతోనే కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసే

(మిగతా 2వ పేజీలో)

## మతం మారితే ఎస్సీ హోదా రద్దే



- హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకే పరిమితి
- ఇతర మతాలకు మారితే రిజర్వేషన్లు వర్తించవు
- క్రైస్తవాన్ని స్వీకరించిన వారికి దళిత హక్కులు లేవు
- అట్రాసిటీ చట్టం కింద రక్షణ కూడా ఉండదు
- ఏపీ హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు
- మత మార్పు వాస్తవాన్ని విస్మరించలేమని స్పష్టం
- తిరిగి మాతృమతంలోకి వచ్చిన ఆధారాలు లేవని వ్యాఖ్య

## మాది ఎలక్షన్ భరోసా కాదు: భట్టి




- ప్రజల జీవితాల్లో మార్పే ప్రభుత్వ లక్ష్యం
- బడ్జెట్‌పై చర్చకు రావకుండా బీఆర్ఎస్ పారిపోయింది
- పదేళ్ల పాలనలో ప్రజలను నిర్బంధించారంటూ విమర్శలు
- ఉద్యోగుల సంక్షేమానికి విప్లవాత్మక నిర్ణయాలు
- రూ.1.20 కోట్ల ప్రమాద భీమాతో కుటుంబాలకు భరోసా
- పాఠశాలల్లో అల్పాహారం, ఇంటర్‌కు మధ్యాహ్న భోజనం
- రైతు భరోసా, ఉచిత విద్యుత్‌పై భారీ కేటాయింపులు

హైదరాబాద్, మార్చి 25 : ఎన్నెన్ని అడ్డంకులు వచ్చినా తెలంగాణ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శాసనసభలో బడ్జెట్‌పై క్లారిఫికేషన్ సందర్భంగా ఆయన ప్రతిపక్ష బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల ముందు మాత్రమే రైతుబంధు నిధులు విడుదల చేసిన గత ప్రభుత్వంలా తమది 'ఎలక్షన్ భరోసా' కాదని తేల్చిచెప్పారు. పదేళ్ల పాటు అధికారంలో ఉండి ప్రజలను, ఉద్యోగులను నిర్బంధించిన వారు, ఇప్పుడు ప్రజా సంక్షేమ బడ్జెట్‌పై చర్చించేందుకు ఓపిక చూపకుండా సభను వీడటం వారి అహంకారానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న తనకు జరిగిన అవమానాలు రికార్డుల్లో ఉన్నాయని, ప్రజల సమస్యలపై మాట్లాడేందుకు మైక్ ఇవ్వని వారు ఇప్పుడు సమాధానాలు వినకుండా వెళ్లిపోతున్నారని విమర్శించారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, అన్ని నిర్ణయాలు ప్రజల అవసరాల చుట్టూనే తిరుగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా నిర్ణయాలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఉద్యోగి మరణించినా కుటుంబం ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో రూ.1.20 కోట్ల ప్రమాద భీమా అమలు చేస్తున్నామని, దీనివల్ల లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని వివరించారు. పేద విద్యార్థులు ఖాళీ కడుపుతో బడికి రాకూడదనే ఉద్దేశంతో పాఠశాలల్లో అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టామని, వారంలో మూడు రోజులు

(మిగతా 2వ పేజీలో)

## ప్రతిపక్షానికి గౌరవం లేదంటూ భారాస వాకౌట్

- సభ నిర్వహణపై హరీశ్‌రావు తీవ్ర విమర్శలు
- గవర్నర్ ప్రసంగంపై అవకాశం ఇవ్వలేదని ఆగ్రహం
- పద్దుల పుస్తకాలు ఇవ్వలేదని నిరసన
- టీ విరామం పేరుతో గంటల తరబడి వాయిదా ఆరోపణ
- శాసనసభ, మండలి నుంచి భారాస బహిష్కరణ
- ప్రతిపక్షాన్ని పట్టించుకోవడంలేదని మండిపాటు



హైదరాబాద్, మార్చి 25: శాసనసభ, శాసనమండలిలో సభా నిర్వహణ సక్రమంగా లేదని ఆరోపిస్తూ భారాస మంగళవారం వాకౌట్ చేసింది. గవర్నర్ ప్రసంగంపై మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకపోవడం, పద్దుల పుస్తకాలు అందించకపోవడం వంటి అంశాలపై

(మిగతా 2వ పేజీలో)



## రాష్ట్ర బడ్జెట్ ఎండమావి లాంటిది: ఏలేటి

- నిధుల్లేని బడ్జెట్ అంటూ ధ్వజం
- అంచనాలు వాస్తవాలకు దూరమని ఆరోపణ
- అప్పులతో భవిష్యత్ తరాలపై భారం
- ఆర్థిక లెక్కల్లో వ్యత్యాసాలపై ప్రశ్నలు



## రాజీనామా విషయంలో పునరాలోచన లేదు

### పార్టీపై అసంతృప్తితో జీవన్‌రెడ్డి నిర్ణయం

## యుద్ధ విరామం విఫలం.. మళ్లీ బాంబుల వర్షం

- ట్రంప్ ప్రకటనకు లెక్కచేయని ఇజ్రాయెల్
- ఇరాన్‌ఇజ్రాయెల్ మధ్య తీవ్ర ప్రతిదాడులు
- టెహ్రాన్, టెల్ అవీవ్‌లో భీకర పేలుళ్లు
- ఇంధన కేంద్రాలకు భారీ నష్టం
- బహ్రెయిన్, యూఏఈల్లోనూ ప్రాణనష్టం
- కువైట్‌లో గంటల తరబడి చీకట్లు
- గల్ఫ్‌కు అమెరికా సైన్యం కదలికలు



వాయిస్ టుడే

బుధవారం, మార్చి 25, 2026

# మతం మారితే ఎస్సీ హోదా రద్దే

## హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకే పరిమితి
## ఇతర మతాలకు మారితే రిజర్వేషన్లు వర్తించవు
## క్రైస్తవాన్ని స్వీకరించిన వారికి దళిత హక్కులు లేవు
## అట్రాసిటీ చట్టం కింద రక్షణ కూడా ఉండదు
## ఏపీ హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు
## మత మార్పు వాస్తవాన్ని విస్మరించలేమని స్పష్టం
## తిరిగి మాతృమతంలోకి వచ్చిన ఆధారాలు లేవని వ్యాఖ్య



న్యూఢిల్లీ, మార్చి 25: హిందూ, బౌద్ధం, సిక్కు మతాలు మినహా ఇతర మతాల్లోకి మారిన వ్యక్తులు తమ షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) హోదాను కోల్పోతారని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ముఖ్యంగా క్రైస్తవ మతాన్ని స్వీకరించిన వారు దళిత హోదాను కోరలేరని, అలాగే ఎస్సీ, ఎస్టీ ఆకృత్యాల నిరోధక చట్టం కింద రక్షణ పొందే అర్హత కూడా ఉండదని తేల్చిచెప్పింది. ఏపీలోని పిట్టలవానిపాలెం గ్రామానికి చెందిన చింతాడ ఆనంద్ అనే వ్యక్తి కేసులో ఈ అంశంపై స్పష్టత వచ్చింది. హిందూ మతం నుంచి క్రైస్తవ మతంలోకి మారి పాస్టర్‌గా కొనసాగుతున్న ఆయనపై దాడి జరిగిందని ఆరోపిస్తూ అట్రాసిటీ కేసు నమోదు చేయగా, ఆ కేసును ఏపీ హైకోర్టు గతంలో కొట్టివేసింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. ఈ సందర్భంగా న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. కేవలం ఎస్సీ ధ్రువీకరణ పత్రం రద్దు కాలేదనే కారణంతో మత మార్పు వాస్తవాన్ని విస్మరించలేమని పేర్కొంది. ఒకసారి ఇతర మతాన్ని స్వీకరించిన తరువాత ఎస్సీ హక్కులు కొనసాగవని స్పష్టం చేసింది. అలాగే, పిటిషనర్ తిరిగి తన మాతృమతంలోకి వచ్చినట్టు లేదా తన సామాజిక వర్గం అతన్ని తిరిగి అంగీకరించినట్టు ఎటువంటి ఆధారాలు లేవని కోర్టు గమనించింది. పైగా అతను దశాబ్దానికి పైగా క్రైస్తవ మతాన్ని ఆచరిస్తూ పాస్టర్‌గా సేవలందిస్తున్నట్టు, గ్రామాల్లో ప్రార్థనలు నిర్వహిస్తున్నట్టు రికార్డులు ఉన్నాయని తెలిపింది. దాడి జరిగిన రోజున కూడా ప్రార్థనలు నిర్వహించిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఘటన సమయానికి అతను క్రైస్తవ మతాన్ని అనుసరిస్తున్నాడని స్పష్టమవుతోందని ధర్మాసనం పేర్కొంది. ఈ నేపథ్యంలో అతనికి ఎస్సీ హోదా లేదా అట్రాసిటీ చట్టం కింద రక్షణ వర్తించదని తేల్చిచెప్పింది.

# యుద్ధ విరామం విఫలం.. మళ్లీ బాంబుల వర్షం



దుబాయ్, మార్చి 25: పశ్చిమాసియాలో యుద్ధాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన ఐదు రోజుల విరామం ప్రభావం కనిపించలేదు. మిత్రదేశం ఇజ్రాయెల్ దాడులను కొనసాగించగా, ఇరాన్ కూడా తీవ్రంగా ప్రతిదాడులకు దిగింది. మంగళవారం రెండు దేశాల మధ్య బాంబుల వర్షం కురిసి పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఇజ్రాయెల్ వైమానిక దళం ఇరాన్‌పై భారీ స్థాయిలో దాడులు చేపట్టగా, టెహ్రాన్ నగరం బాంబుల మోతతో దద్దరిల్లిపోయింది. ఇరాన్ ఇంధన మౌలిక సదుపాయాలు, విద్యుత్ కేంద్రాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని అక్కడి వర్గాలు వెల్లడించాయి. దీనికి ప్రతిగా ఇరాన్ సైన్యం టెల్ అవీవ్‌పై భారీ దాడులకు దిగింది. పూర్తి విజయం సాధించే వరకు యుద్ధం కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఈ ఉద్రిక్తతలు గల్ఫ్ ప్రాంతానికీ విస్తరించాయి. బహ్రెయిన్‌పై జరిగిన డ్రోన్ దాడిలో ఒక సైనికుడు మరణించగా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో ఒక కాంట్రాక్టర్ ప్రాణాలు కోల్పోయాడు. కువైట్‌లో విద్యుత్ వ్యవస్థ దెబ్బతిని గంటల తరబడి చీకట్లు నెలకొన్నాయి. ఇదిలా ఉండగా, పరిస్థితులు మరింత విషమించవచ్చనే ఆందోళనలతో అమెరికా గల్ఫ్ ప్రాంతానికి వేలాదిమంది మెరైన్ సైనికులను తరలిస్తోంది. ఈ పరిణామాలన్నింటితో పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు త్వరలోనే చల్లారే సూచనలు కనిపించడం లేదు.

# రాష్ట్ర బడ్జెట్ ఎండమావి లాంటిది: ఏలేటి

## నిధుల్లేని బడ్జెట్ అంటూ ధ్వజం
## అంచనాలు వాస్తవాలకు దూరమని ఆరోపణ
## అప్పులతో భవిష్యత్ తరాలపై భారం
## ఆర్థిక లెక్కల్లో వ్యత్యాసాలపై ప్రశ్నలు



హైదరాబాద్, మార్చి 25: ఇటీవల శాసనసభలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌ను బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఎండమావిలో నీళ్లు ఉండనట్లే ఈ బడ్జెట్‌లో కూడా నిధులు లేవని వ్యాఖ్యానించారు. శాసనసభలో జరిగిన బడ్జెట్ చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం వాస్తవాలను దాచిపెట్టి ప్రజలను మభ్యపెడుతోందని ఆరోపించారు. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ ఎలా సాధిస్తారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2013-14 నుంచి ఇప్పటివరకు రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి రూ.17.81 లక్షల కోట్లు మాత్రమే ఉండగా, వచ్చే తొమ్మిదేళ్లలో అది రూ.90 లక్షల కోట్లకు ఎలా పెరుగుతుందో వివరించాలన్నారు. కాగ్ నివేదికను ప్రస్తావిస్తూ, ఈ ఏడాది జనవరి వరకు రెవెన్యూ వసూళ్లు కేవలం 60 శాతం మాత్రమే వచ్చాయని, మిగతా 40 శాతం రెండు నెలల్లో ఎలా సాధ్యమవుతుందో ప్రశ్నించారు. వాస్తవ అంచనాలు, సవరించిన అంచనాల మధ్య రూ.26 వేల కోట్ల వ్యత్యాసం ఉందని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని ఎద్దేవా చేస్తూ.. అంచనాలు అధికారులకో, నాయకులకో అనుగుణంగా మారుతున్నాయని విమర్శించారు.

### అప్పులపై తీవ్ర విమర్శలు

రాష్ట్ర ప్రభుత్వం అప్పులను పునర్వ్యవస్థీకరించామని చెబుతున్నప్పటికీ, వాటి భారాన్ని భవిష్యత్ తరాలపై మోపుతోందని అన్నారు. ప్రస్తుతం చెల్లించాల్సిన అప్పులను 39 ఏళ్లకు వాయిదా వేయడం ద్వారా రాబోయే తరాలకు భారంగా మారుస్తున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పుట్టే ప్రతి శిశువుపై భారీ అప్పు భారం పడుతోందని పేర్కొన్నారు. గత రెండేళ్లలో ప్రభుత్వం లక్షల కోట్ల అప్పులు తీసుకున్నప్పటికీ ఎన్నికల హామీలను నెరవేర్చలేకపోయిందని విమర్శించారు. ఓవర్‌డ్రాఫ్ట్ రోజులు గణనీయంగా పెరగడం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారుతున్న సంకేతమని అన్నారు.

### వడ్డీ చెల్లింపులపై సందేహాలు

బడ్జెట్‌లో చూపించిన వడ్డీ చెల్లింపుల లెక్కలు, కాగ్ నివేదికలో ఉన్న గణాంకాలతో సరిపోలడం లేదని ప్రశ్నించారు. ఈ వ్యత్యాసం ఎలా వచ్చిందో ప్రభుత్వం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం గత ఐదున్నరేళ్లలో తెలంగాణకు భారీ మొత్తంలో నిధులు మంజూరు చేసిందని కూడా ఆయన పేర్కొన్నారు.



## ప్రతిపక్షానికి గౌరవం లేదంటూ
# భారాస వాకౌట్

నిరసన వ్యక్తం చేసింది. టీ విరామం అనంతరం శాసనసభలో భారాస డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ టి. హరీశ్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పర్యాటకం, క్రీడలు, మైనార్టీ సంక్షేమానికి సంబంధించిన పద్దులు ఇవ్వలేదని, కనీసం వాటిని చదివే అవకాశమూ కల్పించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజూ ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం కావడం లేదని, టీ విరామం పేరుతో సభను గంటల తరబడి వాయిదా వేస్తున్నారని ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో గవర్నర్ ప్రసంగంపై చర్చకు అవకాశం ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ సభ నుంచి వాకౌట్ చేస్తున్నామని ప్రకటించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న తమకు కనీస గౌరవం ఇవ్వడం లేదని విమర్శించారు. సభా సంప్రదాయాలను ప్రభుత్వం పాటించడం లేదని, తాము బయటకు వచ్చిన తర్వాత కూడా ప్రభుత్వం స్పందించలేదని అన్నారు. ఇక శాసనమండలిలో కూడా ఇదే ధోరణి కొనసాగుతోందని మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి పేర్కొన్నారు. బడ్జెట్‌పై ఉపముఖ్యమంత్రి సమాధానాన్ని బహిష్కరిస్తున్నామని ప్రకటించారు. ప్రభుత్వం ఇష్టారాజ్యంగా సభను నడుపుతోందని, ప్రజల సమస్యల పరిష్కారంపై ఆసక్తి చూపడం లేదని విమర్శించారు.



# హర్మూజ్ జలసంధిని దాటాడానికి ఏ దేశం అనుమతి అవసరం లేదు: భారత్

హర్మూజ్ జలసంధిని దాటాలంటే ఏ దేశం నుంచి అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదని భారత్ స్పష్టం చేసింది. ఈ మేరకు ఓడరేవులు, నౌకాయనం, జలమార్గాల మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా తెలిపారు. పర్షియన్ గల్ఫ్‌లో నిలిచిన నౌకలు హర్మూజ్ జలసంధి మీదుగా వెళ్లాలంటే ఇరాన్ తో ఒప్పందాలు అవసరమనే ప్రచారం సాగుతోంది. ఏదో ఒక రకమైన ఒప్పందం కుదుర్చుకుంటేనే భారత్ నౌకలకు ఇరాన్ అనుమతిస్తోందనే వాదనలు వినిపించాయి. దీనిపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఒప్పందం అనుమతులను భారత్ కొట్టిపారవేసింది. ఎల్పీజీ సహా సరకు రవాణా నౌకలను సురక్షితంగా తీసుకురావడానికి ఇరాన్ నుంచి భారత్ అనుమతి తీసుకున్నదా, ఇందుకోసం డబ్బులు ఏమైనా చెల్లించిందా? అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. రాజేశ్ కుమార్ సిన్హా స్పందిస్తూ, ఈ జలసంధి అంతర్జాతీయ నౌకాయాన ఒప్పందం పరిధిలోకి వస్తుందని వెల్లడించారు. అక్కడ ఏ నౌకలకైనా స్వేచ్ఛా ప్రయాణం ఉంటుందని అన్నారు. అక్కడి నుంచి ప్రయాణంపై నిర్ణయం తీసుకోవాల్సింది షిప్పింగ్ కంపెనీలు, నౌకను అద్దెకు తీసుకున్న కంపెనీలు మాత్రమేనని స్పష్టం చేశారు. అయితే ప్రస్తుత ఉద్రిక్తతల దృష్ట్యా పరిస్థితులను అనుసరించి అందుకు అనుగుణంగా సంస్థలు నిర్ణయం తీసుకుంటాయని అన్నారు.

# అదో తప్పుడు చార్జిషీటు

ఆరోపణలు న్యాయస్థానాల్లో నిలబడవని, ఇది పూర్తిగా బలహీనమైన కేసేనని వ్యాఖ్యానించారు. మూసీ నది అభివృద్ధి పేరుతో ప్రభుత్వం సరైన ప్రణాళిక లేకుండానే ముందుకు వెళ్తోందని కేటీఆర్ విమర్శించారు. ప్రాజెక్టుపై బాధితులతో చర్చలు జరపకుండా, అధికార స్థాయిలోనే నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన విషయంపై స్పందిస్తూ, 2014 రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారమే డీలిమిటేషన్ జరగాలని ఆయన స్పష్టం చేశారు. జనాభా ఆధారంగా కాకుండా ప్రస్తుత నిష్పత్తిని పాటించాలన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం కలగకుండా కేంద్రం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక ట్రాన్స్‌ఫరబుల్ అభివృద్ధి హక్కుల పేరిట భారీ కుంభకోణం జరుగుతోందని కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులు, అనుచరులు ఇందులో భాగస్వాములని అన్నారు. తక్కువ ధరలకు కొనుగోలు చేసిన హక్కులను అధిక ధరలకు విక్రయిస్తున్నారని, ఇది పెద్ద స్థాయి అవినీతి వ్యవహారమని పేర్కొన్నారు. తమ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపిస్తామని, ఇందులో ఉన్న నిజాలను బయటపెడతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# నియోజకవర్గాల పునర్విభజనకు తొలి అడుగు

జిల్లాల్లో విస్తరించే పరిస్థితి ఉండదు. దీంతో పలు నియోజకవర్గాల సరిహద్దుల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశముంది. రాష్ట్ర మొత్తం జనాభాను సమానంగా విభజించి ప్రతి నియోజకవర్గానికి సగటు జనాభా నిర్ణయిస్తారు. అవసరమైతే 10 శాతం వరకు మార్పు అనుమతించబడుతుంది. ఈ ప్రక్రియను పర్యవేక్షించేందుకు సుప్రీంకోర్టు విరమణ పొందిన న్యాయమూర్తి నేతృత్వంలో కమిషన్ ఏర్పాటు చేయనున్నారు. ప్రజాభిప్రాయం సేకరించిన తర్వాత తుది ప్రకటన వెలువడుతుంది. కొత్తగా ఏర్పడే నియోజకవర్గాల్లో ఎక్కువ భాగం హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి వంటి పట్టణ ప్రాంతాల్లోనే ఉండనున్నాయి. అలాగే జిల్లాల వారీగా కూడా పలు కొత్త స్థానాలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. మొత్తంగా ఈ పునర్విభజన రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులకు దారి తీసే అవకాశముండగా, నాయకుల భవిష్యత్తుపై కూడా ప్రభావం చూపే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# డీలిమిటేషన్‌తో ఉత్తరాదికి లాభం.. దక్షిణాదికి నష్టం: సీఎం రేవంత్

పరిస్థితి వస్తుందని చెప్పారు. దీంతో దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యం తగ్గిపోతుందని హెచ్చరించారు. ఈ అంశంపై అన్ని రాజకీయ పార్టీలతో చర్చించి ముందుకు వెళ్లాలని సూచించారు. డీలిమిటేషన్ విషయంలో దక్షిణాది రాష్ట్రాలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఎన్నికల సమయంలో ప్రత్యేకంగా ప్రచారం చేస్తామని తెలిపారు. ఇక ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అవలంబిస్తున్న విధానాలను కూడా ఆయన విమర్శించారు. డీలిమిటేషన్, వివక్ష, అధికారాల పంపిణీ అనే మూడు అంశాలతో కూడిన 'మూడు డీ విధానం'ను అమలు చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర మంత్రివర్గంలో దక్షిణ భారతానికి తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని, కీలక పదవుల్లో ఈ ప్రాంతానికి తక్కువ ప్రాతినిధ్యం ఉందని పేర్కొన్నారు. భారత్ మొత్తం సమానంగా అభివృద్ధి చెందాలంటే ప్రాంతాల మధ్య సమతౌల్యం అవసరమని, దక్షిణాది రాష్ట్రాలు ఐక్యంగా ముందుకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు.

# మాది ఎలక్షన్ భరోసా కాదు: భట్టి



పాలు, మరో మూడు రోజులు రాగిజావ అందిస్తున్నామని చెప్పారు. అదనంగా, ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా తొలిసారిగా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయనున్నట్టు వెల్లడించారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక ప్రతిపక్షం బడ్జెట్ పత్రాలు చించేసి వెళ్లిపోయిందని ఎద్దేవా చేశారు. వ్యవసాయాన్ని పండుగలా మార్చడమే తమ లక్ష్యమని, ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మక కార్యక్రమమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని 29 లక్షల పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందించేందుకు రూ.14 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని, గత ప్రభుత్వంలా ఆస్తులను కుదువబెట్టి ఓట్ల కోసం డబ్బులు పంచే సంస్కృతి తమది కాదని అన్నారు. సన్నధాన్యం పండించే రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామని భరోసా ఇచ్చారు. మత, ప్రాంత భేదం లేకుండా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షల ప్రమాద భీమా కల్పించామని, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, ఆర్టీసీ ఉచిత ప్రయాణం వంటి పథకాల కోసం రూ.50 వేల కోట్లు కేటాయించామని వివరించారు. ప్రజాస్వామ్య ప్రక్రియను గౌరవించి చర్చలో పాల్గొనాల్సింది పోయి మధ్యలోనే వెళ్లిపోవడం ప్రతిపక్ష వైఖరిని వెల్లడిస్తోందని భట్టి విమర్శించారు.



# రాజీనామా విషయంలో పునరాలోచన లేదు
## పార్టీపై అసంతృప్తితో జీవన్‌రెడ్డి నిర్ణయం

జగిత్యాల, మార్చి 25: సీనియర్ కాంగ్రెస్ నేత టి. జీవన్‌రెడ్డి పార్టీని వీడే నిర్ణయంపై దృఢంగా నిలిచారు. పార్టీ తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్న ఆయనను బుజ్జగించే ప్రయత్నాలు ఫలించలేదు. ఈ నేపథ్యంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ జగిత్యాలకు చేరుకుని జీవన్‌రెడ్డితో సమావేశమయ్యారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. పార్టీకి ఆయన సేవలు అవసరమని, నిర్ణయాన్ని పునరాలోచించాలంటూ మహేశ్‌కుమార్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు. అయితే జీవన్‌రెడ్డి మాత్రం తన నిర్ణయంపై వెనక్కి తగ్గలేదు. "ఇప్పటికే జరిగిన అవమానం చాలింది. నా నిర్ణయం మార్చుకునే ప్రశ్నే లేదు. 20 నెలలుగా ఇబ్బందులు పడుతున్నా నాకేం న్యాయం జరగలేదు" అని ఆయన స్పష్టం చేశారు. వార్డు సభ్యుల టికెట్ల కోసం కూడా అడగాల్సిన పరిస్థితి రావడం తనకు అవమానకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కండువా వేయడానికి చేసిన ప్రయత్నాన్ని జీవన్‌రెడ్డి అడ్డుకుని, దానిని పీసీసీ అధ్యక్షుడికే వేయించారు. ఈ ఘటన ఆయన అసంతృప్తిని స్పష్టంగా చూపించింది. తరువాత మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. జీవన్‌రెడ్డిని పార్టీని వీడవద్దని కోరామని, ఆయన తన నిర్ణయాన్ని మార్చుకుంటారని ఆశిస్తున్నామని తెలిపారు. అలాగే రాహుల్ గాంధీకు జీవన్‌రెడ్డి నిజాయతీ, నిబద్ధత తెలుసని, ఆయన కాంగ్రెస్‌లోనే కొనసాగాలని కోరుకుంటున్నట్లు నాయకులు తెలిపారు. అయితే ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ ఫోన్‌లో మాట్లాడినా జీవన్‌రెడ్డి తన నిర్ణయంలో మార్పు ఉండదని తేల్చిచెప్పారు.

# రద్దయిన పనులను సభలో పెట్టడంలో హైదరాబాద్ నగరంపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతా ఉంది

## బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ మార్చ్ 24(వాయిస్ టుడే): తెలంగాణ బడ్జెట్ సమావేశాలు 2026 -27 లో భాగంగా ఆరవ రోజు నిర్వహించిన ప్రశ్నోత్తరాలలో హైదరాబాద్ నగర అభివృద్ధిపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని - నగర అభివృద్ధిపై ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను ప్రజల గొంతుకై బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...."అమెరికన్ రోడ్స్ అర్ నాట్ గుడ్ బెచౌసె అమెరికా ఐస్ రిచ్ బట్ అమెరికా ఐస్ రిచ్ బెచౌసె అమెరికన్ రోడ్స్ అర్ గుడ్ " అంటూ అమెరికా మాజీ అధ్యక్షులు జాన్ ఎఫ్.కెన్నెడీ రహదారులు, మౌలిక వసతులపై తెలియజేసిన గొప్ప మాటలను ప్రస్తావించారు.




తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచి నగరానికి చెందిన ప్రజా ప్రతినిధులం అందరం కలిసి పెద్దలు, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ కలిసి వారి మార్గదర్శకత్వంలో నాటి మున్సిపల్ శాఖామాత్యులు కేటీఆర్ ఆధ్వర్యంలో దాదాపు 47 పనులను, 40 ప్రాజెక్టులను ఎస్ఆర్డిపి అనే కార్యక్రమం ద్వారా పాతబస్తీ తో పాటు నగర శివారు ప్రాంతాలలో ఫ్లై ఓవర్లు, లింక్ రోడ్లతో పాటు అనేక రకాల మౌలిక వసతులు కల్పించి 30 నుండి 40% ట్రాఫిక్ రద్దీని తగ్గించే విధంగా అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చాం. హైదరాబాద్ నగర అభివృద్ధిపై బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను గుర్తించి హైదరాబాదు నగర ప్రజలు మా పార్టీకి చెందిన ఎమ్మెల్యేలకు భారీ మెజార్టీతో మళ్లీ గెలిపించారు.

కానీ నేడు హైదరాబాద్ నగర అభివృద్ధి విషయంలో రెండున్నర ఏళ్లలో కేవలం 120 కోట్లు ఖర్చు పెట్టడానికి చూస్తుంటే ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత అర్థమవుతావుంది. హైదరాబాద్ నగరాభివృద్ధికి దాదాపు 15,500 కోట్లు కేటాయించిన ప్రభుత్వం గత రెండు సంవత్సరాల నాలుగు నెలల్లో 120 కోట్ల పనులు చేపడితే మిగిలిన పనులను చేపట్టేందుకు ఇంకా 100, 120 సంవత్సరాలు అవుతదా...? ఎన్ని సంవత్సరాలు పడుతుంది. ఎందుకు ఈ లోపం. ఇది హైదరాబాద్ నగరానికి చెందిన ప్రజాప్రతినిధిగా బాధతో చెప్తున్న మాట. మంత్రి సమాధానం లో భాగంగా ప్రకటించిన కుత్బుల్లాపూర్ - పైప్లైన్ రోడ్ వయా సెంట్ ఆంటోనీస్ రోడ్, వెన్నెలగడ్డ. కుత్బుల్లాపూర్ - పైప్లైన్ రోడ్ వయా గోదావరి హోమ్స్ పనులు రద్దయ్యాయి. కానీ రద్దయిన పనులను సభలో పెట్టారంటే ప్రభుత్వానికి నగరాభివృద్ధిపై ఉన్న శ్రద్ధ, అధికారులు ఏ విధంగా పనిచేస్తున్నారో స్పష్టమవుతా ఉంది. ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు చేయాలి, ఆ తర్వాత అభివృద్ధి చేయాలి అనే ముఖ్యమంత్రి మాటకు ఆచరణలో, మాటలో సంబంధమే లేదు అనేది స్పష్టమవుతా ఉంది.

మంత్రి మరో సమాధానం లో భాగంగా మియాపూర్ - కూకట్పల్లి వై జంక్షన్ పనులు వర్క్ ఇన్ ప్రోగ్రెస్ అని సమాధానం ఇచ్చారు. కానీ అక్కడ కనీసం ఇటుక పెట్టి, పనులు ప్రారంభించిన దాఖలాలు లేవు. మీ మాటల్లోనే ప్రభుత్వ చిత్తశుద్ధి, అధికారుల పర్యవేక్షణ కనబడతా ఉంది.

ప్యాకేజీ రెండు లో భాగంగా 29 కోట్లతో చేపడుతున్న ఎన్.హెచ్ 44 - రామిరెడ్డి నగర్ వయా ఫాక్స్ సాగర్ పనులను 100 ఫీట్ల లింకు రోడ్డుగా రోడ్డు పనులను చేపట్టిన అక్కడ 100 ఫీట్ల రోడ్డుకు సాధ్యం కాదని 40 ఫీట్లకు కుదించమని అడిగినా ఈరోజు వరకు దానిపై ఎలాంటి నిర్ణయం లేదు. హైదరాబాద్ నగరాభివృద్ధిలో భాగంగా బాచుపల్లి చౌరస్తాలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు 2020, 2021 సంవత్సరంలో శంకుస్థాపన గావించి ప్రారంభమైన ఫ్లై ఓవర్ పనులు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాల నాలుగు నెలలు గడుస్తున్న పర్యవేక్షణ లేక నత్త నడకన సాగుతున్నాయి. 250 ఫీట్ల బ్రహ్మాండమైన రోడ్డు ఇది. ఇప్పటికే ఈ మార్గంలో 30, 40 అంతస్తుల హై రైజ్ అపార్ట్మెంట్లు వస్తున్నాయి. కానీ ఫ్లైఓవర్ పనులు ఎప్పుడు పూర్తవుతాయో అర్థం కావడం లేదు. అదేవిధంగా పేట్ బషీరాబాద్ సర్వేనెంబర్ 25/1, సెయింట్ ఆన్స్ స్కూల్ పక్క నుంచి ఎప్పటినుంచో బాట ఉంది. జర్నలిస్టులకు ఇండ్లు వచ్చినాయి, కాలనీలు వెలిసాయి. నగరాభివృద్ధి లో భాగంగా వెనుక వైపు ఉన్న కాలనీలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ఈ రోడ్డును అభివృద్ధి చేద్దామంటే హెచ్ఎండిఏ కమిషనర్ ఆపుతున్నాడు. ఎందుకు అని అడిగితే పొలిటికల్ ప్రెజర్ అంటున్నారు. ఇప్పటికే వాటర్ వర్క్స్ వారు శివరేజ్ సాంక్షన్ చేసినారు. హెచ్ఎండిఏ కమిషనర్ పనులను ముందుకు సాగనివ్వక పోవడంతో అభివృద్ధి ఆగిపోయింది. దూలపల్లి - కొంపల్లి పనులు పర్యవేక్షణ లేక ముందుకు సాగడం లేదు. బోయిన్ పల్లి - సుచిత్ర - కొంపల్లి - కండ్ల కొయ్య - మేడ్చల్ ఫ్లై ఓవర్ పనులను ఎన్ హెచ్ ఎ ఐ చేపట్టినా ఏజెన్సీ కాంట్రాక్టర్ మూలంగా ఆగిపోయాయి.

ఇప్పటికే 66 సార్లు ఢిల్లీకి వెళ్లిన ముఖ్యమంత్రి ఈ పనుల పురోగతిపై ఏనాడు ఎన్ హెచ్ ఎ ఐ అధికారులను గాని, సంబంధిత మంత్రితో గాని సమావేశమై పనుల పురోగతిపై చర్చించలేదు. హైదరాబాద్ నగరాభివృద్ధిపై నగరంలోని ఎమ్మెల్యేలతో కోఆర్డినేషన్ మీటింగ్ పెట్టాలని మొదటి బడ్జెట్ సమయంలో సీఎం అడిగినం. నగరానికి చెందిన ప్రజా ప్రతినిధులను అందరిని పిలిపించుకుంటాం. మాట్లాడతాం అన్నారు. కానీ ఒక్కసారి కూడా సమావేశం నిర్వహించిన సందర్భమే లేదు. ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్తూ బిజీగా ఉన్నారేమో, కానీ రంగారెడ్డి జిల్లాకు చెందిన ఇన్చార్జి మంత్రిగా ఉన్న మీరైనా సమావేశం ఏర్పాటు చేయాలి కదా. మా బాధలు అసెంబ్లీలో వినరు, బయట విన్నారు. ఓడిపోయిన వాళ్ల పేర్లు బోర్డులపై పెడతారు. సీఎం నిర్లక్ష్యంతోనే హైదరాబాద్ నగర అభివృద్ధి కుంటుపడింది. ఎందుకు నిదర్శనం మంత్రిగారి సమాధానం లోనే తప్పులు ఉన్నాయి. ప్రజలను ఇబ్బందులకు గురి చేసే రాజకీయాలను పక్కనపెట్టి ప్రభుత్వం హైదరాబాద్ నగరాభివృద్ధిపై దృష్టి సారించాలి..



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మార్చ్ 24(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఎనిమిది మందికి మంజూరైన నాలుగు లక్షల యాభై వేల(4,50,000) విలువైన చెక్కులను షాపూర్ నగర్ లోని నివాసంలో అనారోగ్యం కారణంగా చికిత్స చేయించుకున్న రాజేష్ కుమార్, లావు సప్న, శ్రీలేఖ, ముద్దుల బాబు, మహమ్మద్ హుస్సేన్, మాధవి, చిన్న స్వామి, విశాలాక్షి మంజూరైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ ఎఫ్) అనేది నిరుపేదలకు ఆర్థిక అవసరాన్ని తీర్చే ఒక గొప్ప కార్యక్రమం అని తెలియజేశారు, నియోజకవర్గం పరిధిలో నిరుపేదలు అనారోగ్యం బారిన పడి చికిత్స చేయించుకున్నట్లయితే వాటికి సంబంధించిన రసీదులను తమ సిబ్బందికి అందజేసి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులు మంజూరుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## షాపూర్ నగర్ మార్కెట్‌లో క్షయ వ్యాధి (టీబీ) పై అవగాహన సదస్సు




కుత్బుల్లాపూర్ మార్చి 24 (వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, షాపూర్ నగర్ డివిజన్ పరిధిలోని మార్కెట్ ప్రాంతంలో మంగళవారం క్షయ వ్యాధి (టీబీ ) నివారణపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. జిహెచ్ఎంసి డివిజన్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో, మల్లారెడ్డి నర్సింగ్ ఇన్స్టిట్యూషన్స్ వారి సౌజన్యంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పుప్పాల భాస్కర్ మాట్లాడుతూ.. సమాజంలో క్షయ వ్యాధి పట్ల ప్రజలకు సరైన అవగాహన ఉండాలని, లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని సూచించారు. మల్లారెడ్డి నర్సింగ్ కాలేజీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, ఒక ప్రదర్శన (స్కిట్ ) ద్వారా క్షయ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది, దాని నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు పౌష్టికాహారం ప్రాముఖ్యతను ప్రజలకు కళ్ళకు కట్టినట్లు వివరించారు. టీబీ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించడం వల్ల ప్రాణాపాయం తప్పుతుందని విద్యార్థులు వివరించారు.నర్సింగ్ విద్యార్థుల స్కిట్ మార్కెట్‌కు వచ్చిన ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కాలేజీ ఇంచార్జి డ్ర్ బాలసుబ్రమణ్యం , అరుణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ ముకుంద రావు, రవికుమార్ , సాజిద్ , సంజీవ షాబుద్దీన్ , జుబేర్ విద్యార్థులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# దళితుల ఆత్మబంధువు కాంగ్రెస్ పార్టీనే....

**నాడు ఇందిరమ్మ..**
**నేడు రేవంత్ రెడ్డి దళిత బంధువులు**

**రూ.1.72 కోట్ల నిధులు మంజూరు చేయించిన పరమేశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన నాచారం డివిజన్ దళిత సంఘాల నేతలు**




నాగారం, మార్చి 24:-లి(వాయిస్ టుడే): దేశంలో దళితుల ఆత్మబంధువుగా ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీనే అని పలువురు దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఇందిరమ్మ నాటి నుంచి నేడు సీఎం రేవంత్ రెడ్డి వరకు దళితుల పక్షాన నిలిచిన దళిత బంధువులుగా తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నాచారం డివిజన్ అంబేద్కర్ నగర్ స్మశానవాటికకు రూ.1.72 కోట్ల నిధులు మంజూరు చేయించిన ఘనత ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డికే దక్కుతుందన్నారు.

దళిత ఆత్మగౌరవానికి చారిత్రాత్మక అడుగు నాచారం డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ మాదిగ సామాజిక వర్గానికి చెందిన స్మశానవాటిక అభివృద్ధికి 1.72 కోట్లు మంజూరు కావడం ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిందన్నారు. దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రాథమిక అవసరాన్ని గుర్తించి, తక్షణ స్పందనతో నిధులు మంజూరు చేయించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుమూల పరమేశ్వర్ రెడ్డి నాయకత్వం దళిత సమాజానికి విశ్వాసాన్ని కలిగించిందన్నారు. నాచారం డివిజన్ అంబేద్కర్ నగర్ లోని మాదిగ సామాజిక వర్గానికి చెందిన స్మశానవాటిక అభివృద్ధికి రూ.1.72 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ నగర్ స్మశానవాటిక కమిటీ సభ్యులు, మాదిగ సంఘం నాయకులు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అలాగే పరమేశ్వర్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. కేవలం 10 రోజుల్లో స్పందించి నిధులు మంజూరు చేయడం ప్రజాపాలనలో వేగం, బాధ్యతను ప్రతిబింబిస్తుందన్నారు. దశాబ్దాల నిర్లక్ష్యానికి ముగింపు పలికి దళిత గౌరవాన్ని కాపాడిన ఘనత ఇదేనన్నారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం దళితుల ప్రాథమిక అవసరాలపైన కనీస శ్రద్ధ చూపలేకపోయిందని స్థానికులు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. స్మశానవాటిక వంటి అత్యవసర మౌలిక సదుపాయాన్ని కూడా అభివృద్ధి చేయకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే దళితులను గుర్తుచేసుకుని, తరువాత పూర్తిగా విస్మరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఖండించారు. అయితే, ప్రస్తుత ప్రజా పాలనలో ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, పరమేశ్వర్ రెడ్డి చొరవతో మాదిగ సమాజానికి గౌరవప్రదమైన మౌలిక సదుపాయాలు అందుతున్నాయని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఆర్. మోహన్, మాజీ ఫ్లోర్ లీడర్ జి. కృష్ణారెడ్డి, నాచారం కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు బండారం శ్రీకాంత్ గౌడ్, మాజీ అధ్యక్షులు వి.ఎస్. ప్రకాశ్ రెడ్డి, కార్పొరేటర్ అభ్యర్థి అశ్వద్ధామ రెడ్డి, మెతుకు శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ మహేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నూతన కంటి రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి మునిసిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణ శంఖుస్థాపన కు సిఎంకు ఆహ్వానం



నాగారం, మార్చి 24,(వాయిస్ టుడే): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మల్కాజిగిరి మునిసిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణ శంఖుస్థాపన కార్యక్రమానికి రావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేసారు. మంగళవారం ఎమ్మెల్యే సిఎంను మర్యాద పూర్వకంగా కలిసి వచ్చే వారం జరిగే మల్కాజిగిరి మున్సిపల్ కమిషనరేట్ భవమ (ఎంఎంసి) భూమి పూజ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని కోరారు. ఉప్పల్ ప్రాంతంలో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు ప్రజలకు నాణ్యమైన విద్య అందించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి కూడా నిధులు కేటాయించాలని అభ్యర్థించారు. ఉప్పల్ నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభా, మౌలిక సదుపాయాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. రామంతపూర్ ప్రాంతం లో కొత్త పోలీస్ స్టేషన్‌ను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా చర్లపల్లి డివిజన్ పరిధిలోని 2009లో నిర్మించిన ఇందిరా గృహకాల్ప పథకం కింద నిర్మించిన కాలనీల్లో నీటి లీకేజీలు, డ్రైనేజ్ సమస్యలు, స్లాబ్ పగుళ్లు వంటి సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. ఏ విభాగం పెట్టించుకోవటం లేదు అని ఆయన సిఎం దృష్టకి తీసుకెళ్లారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖలకు తక్షణ ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కాలనీ చుట్టూ ఉన్న ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్న నేపథ్యంలో వాటిని రక్షించేందుకు చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల కి స్థలం కేటాయించాలని కోరారు.పటేల్ కుంట అలాగే రామాంత పూర్ చిన్న చెరువులను అభివృద్ధి చేయాలని ఆయన కోరారు.సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



## కుషాయిగూడ అభివృద్ధికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషి

**ఎమ్మెల్యే కు కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ధన్యవాదాలు.**

**కుషాయిగూడలో 60 లక్షల రూపాయలతో స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులు ప్రారంభించిన బండారి లక్ష్మారెడ్డి.**


నాగారం, మార్చి 24,:-(వాయిస్ టుడే) కుషాయిగూడలో రోడ్ నెంబర్ 2 లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేదని అక్కడ నూతన డ్రైనేజ్ లైన్ కావాలని కోరుతూ కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున స్థానిక ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతి పత్రం ఇచ్చిన నేపథ్యంలో అధికారులను కుషాయిగూడకు పంపించి సమస్యను తెలుసుకొని వెంటనే కుషాయిగూడ రోడ్ నెంబర్ 2 లోపల నుండి ప్రారంభమై కుషాయిగూడ పోచమ్మ గుడి వరకు నూతన పెద్ద స్టేమ్ వాటర్ డ్రైన్ లైన్ ని మంజూరు చేయించడం జరిగింది. ఈ పనులను అధికారులు మంగళవారం అధికారికంగా ప్రారంభించినందుకు ఎమ్మెల్యే కు కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

## ఉప్పల్ నియోజకవర్గంలో చెరువులకు మహార్ధశ

**రూ.102 కోట్లతో సుందరీకరణ, అభివృద్ధి పనులు**

**ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ పరమేశ్వర్‌రెడ్డి**

**హెచ్ ఎండి పెద్ద చెరువును సందర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్**



నాగారం, మార్చి 24:-(వాయిస్ టుడే): ఉప్పల్ నియోజకవర్గంలోని చెరువులను రూ.102 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. చెరువులలో అభివృద్ధితో పాటు సుందరీకరణ పనులను కూడా చేపడుతున్నట్టుగా చెప్పారు. కాగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆహ్వానం మేరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ మంగళవారం నాచారం (హెచ్ఎంటీనగర్) చెరువును సందర్శించారు. నాచారం చెరువులో త్వరలోనే అభివృద్ధి, సుందరీకరణ పనులను చేపట్టనున్నట్టుగా ఈ సందర్భంగా రంగనాథ్ తెలిపారు. రూ.30 కోట్ల నిధులతో త్వరలోనే పనులు జరుగుతాయన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని చెరువుల అభివృద్ధి, సుందరీకరణకు కృషి చేస్తున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో మొదటి విడతలో నాలుగు చెరువుల అభివృద్ధి, సుందరీకరణ పనులకు నిధులు సైతం మంజూరు చేయించినట్టుగా చెప్పారు. ఉప్పల్ నల్ల చెరువు రూ.20 కోట్లు, నాచారం (హెచ్ఎంటీనగర్) చెరువు రూ.30 కోట్లు, కాప్రా చెరువు రూ.35 కోట్లు, రామంతాపూర్ పెద్ద చెరువు రూ.17 కోట్ల చొప్పున నిధులొచ్చినట్టుగా తెలిపారు. ఇప్పటికే ఉప్పల్ నల్లచెరువులో పనులను చేపట్టి తుది దశలో ఉన్నాయన్నారు. అతిత్వరలోనే నాచారం. మిగతా చెరువులలో పనులను చేపట్టనున్నట్టుగా చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటి కాలనీ ప్రధాన కార్యదర్శి రామకోటేశ్వరరావు, రవీందర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, చిలకనగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతిలో మహిళలు గాజులు తొడిగిన చేతితోనే ఏకే 47ను పేర్చగలరు

## భారత సైన్యపు మాజీ అధికారిణి కెప్టెన్ మీరా సిద్ధార్థదవే....

## ఓయూలో ప్రారంభమైన అంతర్జాతీయ మహిళా సదస్సు



సికింద్రాబాద్, మార్చి 24 (వాయిస్ టుడే ప్రతినిధి): మహిళా దినోత్సవం-2026 కోసం ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన నినాదం "గివ్ టు గెయిన్" "సుస్థిరత కోసం మహిళా శక్తి" అనే అంశంపై ఓయూ ఠాగూర్ ఆడిటోరియంలో మూడు రోజుల అంతర్జాతీయ సదస్సును మంగళవారం ప్రారంభించారు. ఈ సదస్సుకు ప్రొఫెసర్ కుమార్ మొలుగరం అధ్యక్షత వహించగా... భారత సైన్యపు మాజీ అధికారిణి కెప్టెన్ మీరా సిద్ధార్థదవే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కెప్టెన్ మీరా సిద్ధార్థ దవే మాట్లాడుతూ... గివ్ టు గెయిన్" ఒక గొప్ప మార్పు అని అమె అవర్ణించారు. భారతీయ మహిళ ఇక్కడి సంస్కృతిలో ధరించే చీర, శిగలో పూలు, గాజులు తొడిగిన చేతితోనే ఏకే 47 లు పేల్చ గలదని, రాకెట్ లాంఛర్లు ప్రయోగించగలదని కొనియాడారు. సుస్థిరతకు సైనికుడి క్రమశిక్షణ, నాయకుడి ప్రణాళిక అవసరం" అని ఆమె అన్నారు. "గివ్ టు గెయిన్" అనేది కేవలం ఇచ్చిపుచ్చుకోవడమే కాదని, సమాజంలో గొప్ప మార్పుకు నాంది అని ఆమె వివరించారు. నైతిక నాయకత్వం, వ్యక్తిత్వ నిర్మాణం అనేవి సామాజిక సుస్థిరతకు పునాదులని ఆమె పేర్కొన్నారు. దేశ, సమాజ అవసరాలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి... వ్యక్తిగత ప్రయోజనాలకు ప్రాధాన్యత లేకపోవటమే గివ్ టు గెయిన్ సారాంశమని వ్యాఖ్యానించారు. ప్రొఫెసర్ కుమార్ మొలుగరం మాట్లాడుతూ..మహిళా సాధికారతలో ఓయూ మొదటి వరుసలో ఉందని పేర్కొన్నారు. ఈ సదస్సు కేవలం ఒక విద్యా కార్యక్రమం మాత్రమే కాదని... ప్రపంచ సుస్థిరతలో మహిళల యొక్క విశిష్ట దృక్పథాలను భాగం చేయాలనే ఒక పిలుపుగా అభివర్ణించారు. ఈ మార్పుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఒక కేంద్ర బిందువుగా నిలవడం గర్వకారణంగా ఉందని అన్నారు. ప్రముఖుల మాటలనూ ప్రస్తావిస్తూ.... ఓయూలో మహిళా నాయకత్వం ఉత్తమ ఫలితాలిస్తుందని గుర్తు చేశారు. 50 శాతానికి పైగా మహిళలే ఆయా విభాగాలకు నాయకత్వం వహిస్తున్నారని.... ఓయూ విద్యార్థుల్లో 65శాతం విద్యార్థినిలేనని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళలు ఆయా రంగాల్లో ఘననీయ పురోగతి సాధించారని... అత్యంత ప్రభావిత మహిళల పేర్లు చదువుతూ వారు ఏ రంగంలో స్ఫూర్తిగా నిలిచారో వివరించారు. వారిలాగే భవిష్యత్తులో ఓయూ విద్యార్థినులు ప్రపంచానికి ఆయా రంగాల్లో నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం

తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ... సామాజిక సమానత్వం కోసం విద్యార్థులు వాస్తవిక పరిష్కారాలను కనుగొనాలని పిలుపునిచ్చారు. సమాజంలో మహిళలు త్యాగానికి ప్రతిరూపంగా అభివర్ణించారు. అందుకే కుటుంబ వ్యవస్థ నిలబడిందని గుర్తు చేసారు. పద్మశ్రీ డాక్టర్ మంజుల అనగాని మాట్లాడుతూ... మహిళలు తమ అంతర్గత విలువను గుర్తించాలని, ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. వృత్తి జీవితంలో ఆరోగ్యాన్ని విస్మరించటం సరికాదని హితవు పలికారు. మహిళలు వాడే ప్లాస్టిక్ సానిటరీ ప్యాడ్ ల వల్ల మహిళలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని.. ఆర్గానిక్ లేదా ప్రత్యమ్నాయాలు వెతకాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వల్ల తీవ్ర అనార్థాలున్నాయని గుర్తు చేశారు. మహిళల ఆరోగ్యం, సాధికారత అనే అంశంపై ఆమె కీలకోపన్యాసం చేశారు. పద్మశ్రీ డాక్టర్ పి. రఘురామ్ మాట్లాడుతూ... మహిళలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. రొమ్ము క్యాన్సర్ రోగుల్లో 60 శాతం మంది అడ్వాన్స్డ్ స్థితిలో ఆసుపత్రులకు వస్తున్నారని అన్నారు. చదువుకున్న మహిళల్లోనూ కాన్సర్ల పట్ల అవగాహన లేకపోవటం ఆవేదన కలిగిస్తోందన్నారు. మొదటి దశలోనే గుర్తిస్తే సులభంగా నయం చేసే అవకాశముందన్నారు. రొమ్ము క్యాన్సర్ పట్ల అవగాహన కల్పిస్తూనే, యువత "అమ్మ, అమ్మభాష, అమ్మదేశం" నుండి స్ఫూర్తిని, శక్తిని పొందాలని పిలుపునిచ్చారు. ప్రముఖ నటి గౌతమి తడిమల్లా మాట్లాడుతూ..నిజ జీవితంలో మహిళలకు ఎదురయ్యే ఆటుపోట్లు ఎలా ఎదుర్కొవాలనే అంశాలపై ప్రసంగించారు. కుటుంబ జీవితం, మహిళల ఆరోగ్య జీవితంపై ఆమె లోతైన ప్రసంగం చేశారు. ప్రొఫెసర్ రేఖా పాండే మాట్లాడుతూ... తెలంగాణ మహిళా ఉద్యమాల చరిత్రను వివరించారు. సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ ఎం.విజ్జులత స్వాగతోపన్యాసం చేశారు. సదస్సు కార్యక్రమానికి ఓయూ రిజిస్ట్రార్ ఆచార్య జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ ఎస్. జితెంద్ర కుమార్ నాయక్, ప్రొఫెసర్ హమీదా బీ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వర్గీయ కీ.శే.ఆచార్య జయశంకర్ విగ్రహ ఆవిష్కరణ

కుత్బుల్లాపూర్ మార్చి 24(వాయిస్ టుడే): తెలంగాణ సిద్ధాంతకర్త, ఆరు దశాబ్దాల ఉద్యమ ప్రదాత, అపర మేధావి, తెలంగాణ జాతిపితగా పేరుగాంచిన స్వర్గీయ కీ.శే.ఆచార్య కొత్తపల్లి జయశంకర్ (సార్) జ్ఞాపకార్థంగా ప్రగతి నగర్‌లోని అలీప్ సర్కిల్‌లో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించి, అనంతరం పూలమాల అర్పించి గణ నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, ఆచార్య జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించి, తన జీవితాన్ని ప్రజల కోసం అంకితం చేసిన మహానుభావుడని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ, తెలంగాణ అభివృద్ధికి కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## ఛత్ పూజ మహోత్సవ కార్యక్రమం

కుత్బుల్లాపూర్ మార్చ్24(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి అయోధ్య నగర్ లో ఛత్ పూజ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా అయోధ్య నగర్ ఛత్ పూజా సేవ సమితి వారి ఆధ్వర్యంలో భక్తి భావంతో జరిగిన ఛత్ పూజా కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమంలో సిద్ధిరాములు, జ్ఞానేశ్వర్, ఉమేష్ సింగ్, ప్రమోద్ సింగ్, అంజయ్య, జాకి, నరేష్, కృపాల్ యాదవ్, రాంబాబు సింగ్, కూన శ్రావణ్ గౌడ్, బాసుపల్లి సందీప్ గౌడ్, మానస్ గౌడ్, అఖిలేష్ సింగ్, గుడ్డు సింగ్, శర్మ జీ, పరక్, గనశాయం, గోరక్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## యాదగిరిగుట్టలో టీజీ ఎస్పీఎఫ్ (TG SPF) సిబ్బంది 10 కిలోమీటర్ల పరుగు



యాదగిరిగుట్ట : టీజీ ఎస్పీఎఫ్ డైరెక్టర్ జనరల్ శ్రీమతి స్వాతి లాక్రా ఆదేశాలు, కమాండెంట్ శ్రీ ఎన్. త్రినాధ్ సూచనల మేరకు యాదగిరిగుట్ట ఆలయ భద్రతా ఎస్పీఎఫ్ సిబ్బందికి ఈరోజు ఉదయం 10 కిలోమీటర్ల పరుగు (Run) నిర్వహించారు. తులసి కాటేజ్ నుండి మల్లాపురం వరకు సాగిన ఈ పరుగులో అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ?సిబ్బందిలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ పెంపొందించడం మరియు భక్తులకు మెరుగైన భద్రత కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ కె. శేషగిరి రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవి, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి. మాణిక్ ప్రభు. నాగేశ్వరరావు. రాజయ్య. కనకయ్య. లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## హెల్మెట్ పెట్టుకో ప్రాణం దాచుకో..

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ ఖమ్మఅనెంప్ర్ర యాదవ్ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా యాదగిరిగుట్ట ట్రాఫిక్ పిఎస్ పరిధిలో వంగపల్లి, పెద్ద కందుకూరు, ఆలేరు, మోటకొండూరు పరిధిలో హెల్మెట్ లేకుండాచీఎ163 హైవే ఎక్కే వాహనాలకు స్పెషల్ గా కౌన్సిలింగ్ చేయించి, అవసరమైన వాళ్లకి హెల్మెట్ కొనిపించి, హెల్మెట్ ధరించని వాళ్లకు ఫైన్లు విధించడం జరిగింది. వరంగల్ హైవే మీద టూ వీలర్స్ వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ స్ ధరించాలని లేనియెడల ఇకమీదట కచ్చితంగా ఫైన్లు విధించడం జరుగుతుందని స్థానిక యాదగిరిగుట్ట ట్రాఫిక్ సిఐ ఎలగొండ కృష్ణ తెలిపినారు. ప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్ ధరించడం వల్ల తలకు గాయాల తీవ్రత తగ్గుతుందని హాస్పటల్లో అయ్యే బిల్లు కూడా తగ్గుతుందని తెలిపినారు. ఈరోజు యాదగిరిగుట్ట ట్రాఫిక్ పిఎస్ పరిధిలో 36 హెల్మెట్లు కొనిపించడం,అదేవిధంగా హెల్మెట్ ధరించని వాహనదారులకు 44 ఫైన్స్ విధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ట్రాఫిక్ ఎస్ఐ దేవేందర్, ఆర్ఎస్ఐ రాజు, కానిస్టేబుళ్లు కోటి సురేష్ నితిన్ సైదులు మిగతా సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## "మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి... జీవితాన్ని కాపాడుకోండి"

### విద్యార్థులకు జగద్గిరిగుట్ట సీఐ వెంకటేష్ సూచనలు

కుత్బుల్లాపూర్ మార్చ్ 24(వాయిస్ టుడే ): మత్తు పదార్థాల బారిన పడితే భవిష్యత్తు నాశనం అవుతుందని, చిన్ననాటి నుంచే వాటి పట్ల అవగాహన కలిగి ఉండాలని జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ విద్యార్థులకు సూచించారు. స్థానిక రాజీవ్ గృహకల్పలోని సంస్కృతి పాఠశాలలో జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ వెంకటేష్ మాట్లాడుతూ, తెలియని వయసులో కొందరు మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

"దీపం కాలుతుందని తెలిసి ఎవరూ తాకరు... అదే విధంగా మత్తు పదార్థాల జోలికి కూడా పోకూడదు" అని విద్యార్థులకు స్పష్టంగా సూచించారు. సమాజంలో నకిలీ వస్తువులు ఎలా అందుబాటులో ఉన్నాయో, అదే విధంగా మత్తు పదార్థాలు కూడా సులభంగా లభిస్తున్నాయని తెలిపారు. అయితే వాటిని అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. యువత మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బాలికలు ప్రతి విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. తెలిసినవారైనా, తెలియని వారైనా అనుచితంగా ప్రవర్తిస్తే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని తెలిపారు. బాలికల రక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన షీ టీమ్స్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా ప్రభావానికి లోనుకాకుండా, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన మార్గంలో సత్ప్రవర్తనతో ముందుకు సాగాలని సీఐ వెంకటేష్ విద్యార్థులకు హితవు పలికారు. సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించి, ఎవరైనా ప్రమాదంలో ఉంటే వారికి సహాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, కానిస్టేబుళ్లు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు



యాదగిరిగుట్ట (వాయిస్ టుడే): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి అరాచక కమిషన్ పాలనతో తెలంగాణను భ్రష్టు పట్టిస్తూ ప్రజల బతుకులను ఆగం చేస్తూ భవిష్యత్ తరాల కు భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వంనీ అడుగడుగునా నిలదీస్తున్న బిఆర్ఎస్ బిసి కుల సంఘాల నాయకుల ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం తలపెట్టిన సందర్భంగా మంగళవారం పోలీసులు బిఆర్ఎస్ పార్టీ నాయకులను అక్రమంగా ఇంటిదగ్గర అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అక్రమ అరెస్టుకు భయపడేది లేదని ప్రభుత్వంలో బిఆర్ఎస్ పార్టీకి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక ఇలాంటి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టడం, ఈ ప్రభుత్వం దుర్మార్గ పాలన లో విసుకు చెందిన ప్రజలు రాబోయే ఎలక్షన్లో కాంగ్రెస్ పాలనకు అంతం చేయడం తథ్యం అని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముక్కెర్ల సతీష్ యాదవ్ అలాగే కర్రె చంద్రశేఖర్ అన్నారు .ఇలాంటి అక్రమ కేసులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని ప్రజల కోసం పనిచేయడంలో బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు ముందుంటుందని ,అరెస్ట్ అయిన వారిలో యాదాద్రి భువనగిరి జిల్లా అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఉ యాదగిరిగుట్ట బిఆర్ఎస్ యువజన అధ్యక్షులు ముఖ్యర్ల సతీష్ యాదవ్ మల్లాపురం గ్రామ శాఖ ఇన్చార్జ్, వార్డు సభ్యులు కర్రె చంద్రశేఖర్ ఉన్నారు.



## రాష్ట్రపతి నిలయంలో నిర్వహించిన వరల్డ్ వాటర్ డేలో కేర్ మోడల్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ

హైదరాబాద్: మార్చి 24; ( వాయిస్ టూ డే): ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ బొల్లారం రాష్ట్రపతి నిలయంలో జరిగిన వివిధ కార్యక్రమంలో నల్లకుంటా కేర్ మోడల్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఎలక్యూషన్లో ఆరుగురు విద్యార్థులు మరియు స్లోగన్ రైటింగ్ లో ఆరుగురు విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో కేతన అనే విద్యార్థిని స్లోగన్ రైటింగ్ లో రెండవ బహుమతి సాధించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఆర్.టి.ఐ కమిషనర్, పర్యావరణవేత్త దిలీప్ రెడ్డి నీటి సంరక్షణ ప్రాముఖ్యత గురించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం పోటీల్లో విజేతలకు ఆయన బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కేర్ మోడల్ హైస్కూల్ విద్యార్థినిలు జాహ్నవి, సుప్రియ, సాత్విక, కేతన, సాయి లక్ష్మి, సాన్విక, దయాక్షి, సాహిత్య, హనీ శ్రీ, భవ్య, సుశానిహారిక, నిత్య లు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి మహోత్సవాలకు ఘన ఆహ్వానం

## బండి రమేష్‌కు ప్రత్యేక ఆహ్వాన పత్రిక అందజేత



కూకట్‌పల్లి: మార్చి 24(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ డివిజన్‌లోని భరత్ నగర్ కాలనీ శ్రీ హరి హర క్షేత్ర దేవస్థానంలో ఈ నెల 27న నిర్వహించనున్న శ్రీరామ నవమి మహోత్సవాలు సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం ఘనంగా ఆహ్వాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ కార్యాలయానికి ఆలయ కమిటీ సభ్యులు మరియు భరత్ నగర్ వెల్ఫేర్ కమిటీ ప్రతినిధులు కలిసి వెళ్లి, ఆయనకు ప్రత్యేక ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించి, శ్రీ రామ నవమి పర్వదినాన జరిగే ప్రత్యేక పూజలు మరియు కార్యక్రమాల్లో పాల్గొని దేవస్థానానికి ఆశీస్సులు అందించవలసిందిగా వినమ్రంగా కోరారు. ఈ ఆహ్వానాన్ని బండి రమేష్ సానుకూలంగా స్వీకరించి, కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మూర్తి, వెంకటపతి రాజు, నాగేంద్రబాబు, బిక్షపతి గౌడ్, అలాగే భరత్ నగర్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు నాగిరెడ్డి, నాగేశ్వరరావు, పి. వెంకటేశు మరియు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. భరత్ నగర్ కాలనీలో నిర్వహించే శ్రీ రామ నవమి మహోత్సవాలు ప్రతి సంవత్సరం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుగుతుండగా, ఈ ఏడాది మరింత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# టైం స్కేల్ ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి

### ఉద్యోగ భద్రత కల్పించాలి...

### కనీస వేతనం 26,000 చెల్లించాలి...

### యూనివర్సిటీలకు బడ్జెట్ పెంచాలి...

### తెలంగాణ యూనివర్సిటీస్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్...



సికింద్రాబాద్, మార్చి 24 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలోనీ అన్ని యూనివర్సిటీలలో పనిచేస్తున్న టైం స్కేల్ ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా పరిగణించాలని, టైం స్కేల్, డైలీ వేజెస్, ఎమ్మెన్నార్, కంటీంజెంట్, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కు ఉద్యోగ భద్రత కల్పించి, దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ యూనివర్సిటీస్ ఒ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ఇందిరా పార్క్ వద్దగల ధర్నాచౌక్లో తెలంగాణ యూనివర్సిటీస్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, టైం స్కేల్ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారితే తమ కష్టాలు తీరుతాయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నామని, అయినా తమకు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వం నిరాషే మిగిల్చిందని ఆవేదన వెలిబుచ్చారు. రాష్ట్రంలో 18 యూనివర్సిటీలలో సుమారు పదివేల మంది నాన్ టీచింగ్ సిబ్బంది. టైం స్కేల్, డైలీ వేజెస్, ఎన్ ఎమ్ ఆర్, కంటింజెంట్, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ పద్ధతిలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్నారని ఏజెన్సీల ద్వారా నియామకాలు జరుపడం వల్ల కార్మికులందరూ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. కనీస వేతనాలు, చట్టబద్ధత సౌకర్యాలు లేవన్నారు, సరైన జాబ్ చాట్ లేదని, వేతనాలు తీవ్రమైన వ్యత్యాసాలు ఉన్నాయన్నారు, ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా వారి జీవితమే ప్రమాదంగా మారిందన్నారు. 20, 30 సంవత్సరాల నుండి యూనివర్సిటీ సేవలందించిన ఉద్యోగులకు రిటైర్ అయిన తర్వాత వట్టి చేతులతో ఇంటికి వెళ్ళవలసి రావడం అత్యంత బాధాకరమని గోడు వెళ్ళబోసుకున్నారు. సర్వీస్ లో ఉన్నప్పుడు అనారోగ్యానికి గురైతేఆదుకునే దిక్కే లేదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, 10 సంవత్సరాల పని చేసిన వారందరిని రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని కోర్టు తీర్పులు ఉన్నప్పటికీ వాటి అమలు తీరని కలగానే మిగిలిపోతుంది అన్నారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా నైనా కాంగ్రెస్ ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. టైం స్కేల్ ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని పాత పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. 10 సంవత్సరాల సర్వీస్ దాటి, విద్యార్హత అనుభవాన్ని పరిగణలోకి తీసుకొని సీనియార్టీ ప్రకారం కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ డైలీ వేజ్ ఉద్యోగులను దశలవారీగా టైమ్ స్కేల్ పరిధిలోకి తీసుకురావాలనీ కోరారు. నాన్ టీచింగ్ సిబ్బందికి 26000 కనీస వేతనం చెల్లించాలన్నారు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, రెగ్యులర్ ఉద్యోగులకు వర్తించే వారంతా సెలవులు అమలు చేయాలన్నారు. ఉద్యోగుల వయోపరిమితి 61 సంవత్సరాలు పెంచాలని కోరారు. పదవి విరమణ సందర్భంగా గ్రాట్యూటీ 20 లక్షలు చెల్లించాలన్నారు. 10 లక్షల ప్రమాద బీమా,ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సర్వీసులో ఉన్న టైం స్కేల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగి ఏ కారణం చేతనైనా మరణిస్తే ఆ కుటుంబ వారసులకు ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళా ఉద్యోగులకు ఆరు నెలల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలన్నారు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీస్ నాన్ టీచింగ్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీస్ ఎంప్లాయిస్ ఒ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మెట్టు రవి, గౌరవాధ్యక్షులు వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.పద్మశ్రీ, కార్యదర్శి దశరథ్, దేవేందర్, అంజయ్య, రవికుమార్, శ్రీనివాస్, మహేందర్, చిరంజీవి, టైం స్కేల్, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.




## టీ - సేవ ఆన్ లైన్ స్కిల్ కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్, మార్చి 24: టీ - సేవ ఆన్ లైన్ స్కిల్ కేంద్రాల ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పంచాయితీ, మండల, మున్సిపాలిటీ, జిల్లా, సిటీల నుండి అర్హత, ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు టీ-సేవ సెంటర్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి తెలిపారు. క్రొత్త పాన్ కార్డులు అప్లై, కరెక్షన్ చేయవచ్చు, బస్సు, ట్రైన్, విమానాల టికెట్స్ బుకింగ్స్, బ్యాంకు మనీ ట్రాన్స్ ఫర్లు, ఆధార్ ఆధారిత పేమెంట్ సిస్టం, మైక్రో ఎటిఎం సేవలు, కాష్ డిపోసిట్స్, హెల్త్, బైక్ అండ్ కార్ ఇన్సురెన్సెస్, బిల్లుల చెల్లింపులు, 1000 కి పైగా స్కిల్ డెవలప్మెంట్ కోర్సుల్లో ఆన్ లైన్ శిక్షణా తరగతుల కు రిజిస్ట్రేషన్, 500 కి పైగా స్కిల్ టెస్ట్ సర్టిఫికేషన్ కొరకు రిజిస్ట్రేషన్, 100 కి పైగా ప్రభుత్వ పరీక్షలకై మాక్ టెస్ట్ ల కై రిజిస్ట్రేషన్ మొదలగు ఆన్లైన్ సేవలను వినియోగ దారులకు అందించడం తో పాటు ఆన్ లైన్ లో వివిధ సేవలను అందిచడం ద్వారా అభ్యర్థులు స్వయం ఉపాధి పొందే వీలుంది. ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు వెబ్ సైట్: www.tsevaonline.com

ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకునేందుకు చివరి తేదీ: ఏప్రిల్ 09. వివరాలకు ఫోన్: 8179955744 సంప్రదించాలని ఆయన సూచించారు.

## మున్నూరుకాపులు రాజకీయాలలో రాణించాలి

### తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంఘం (పటేల్స్) యువజన విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా కోపల్లి సత్యనారాయణ పటేల్ నియామకం

### తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంఘం (పటేల్స్) అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య



హైదరాబాద్, మార్చి 24: మున్నూరుకాపులు సామాజిక సేవా కార్యక్రమాలు, వ్యవసాయం, వ్యాపార రంగానికే పరిమితం కాకుండా రాజకీయాలలో రాణించేందుకు ముందుకు సాగాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంఘం (పటేల్స్) అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ పిలుపునిచ్చారు. మంగళవారం బర్కత్ పుర లోని సంఘం కార్యాలయంలో సంఘం యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కోపల్లి సత్యనారాయణ పటేల్ ను నియమిస్తూ నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యువజన విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.రాజ్ కుమార్ తో కలిసి ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంఘాన్ని అభివృద్ధి పరుస్తూనే ప్రజా సేవలో తమ స్థానాన్ని మెరుగుపరుచుకోవాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన మున్నూరుకాపుల అందరికి లబ్ధి చేకూర్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని కోరారు. రాజకీయాలను శాసించే స్థాయికి మున్నూరుకాపులు ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా వెనుకబాటుతనానికి గురవుతున్న మున్నూరుకాపుల అభివృద్ధి కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్నూరుకాపులంతా ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు.

# మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి

### కనీస వేతనం 26,000 చెల్లించాలి

### వేతనాలకు రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి...

### తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్...



సికింద్రాబాద్, మార్చ్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ లు, మున్సిపాలిటీలలో పనిచేస్తున్న 65 వేల మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఎన్ ఎమ్ ఆర్ తదితర పద్ధతుల్లో పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మనెంట్ చేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు అనుబంధ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్దగల ధర్నా చౌక్లో మున్సిపల్ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ పాలడుగు సుధాకర్ లు పాల్గొని మద్దతు తెలుపుతూ మాట్లాడారు. మున్సిపల్ కార్పొరేషన్ లో సంవత్సరాల తరబడి విధులు నిర్వహిస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలుకు కావడంలేదని, ఉద్యోగ భద్రత లేదని, అనేక మున్సిపాలిటీలలో నెలలు తరబడి వేతనాలు చెల్లించడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. సామాజిక భద్రత చట్ట ప్రకారం ఏ కార్మికుని కైనా వైద్య సదుపాయం, ప్రమాద బీమా, పిఎఫ్, ఇ ఎస్ ఐ, గ్రాటివిటీ, పెన్షన్, ప్రసూతి ప్రయోజనాలు లాంటి సదుపాయాలు కల్పించాలని భారత రాజ్యాంగం, దేశ అత్యున్నత న్యాయస్థానాలు చెబుతున్నప్పటికీ... ప్రభుత్వం సామాజిక భద్రత కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తుందనీ అన్నారు. మున్సిపాలిటీలు కార్పొరేషన్లు విస్తరణ దృష్టిలో పెట్టుకొని ప్రజల అవసరాలకు అనుగుణంగా అదనపు కార్మికులను నియమించి, కార్మికులకు పని భారాన్ని తగ్గించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా మున్సిపల్ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26,000గా నిర్ణయించి కేటగిరీల వారిగా వేతనాలు చెల్లించాలన్నారు. వేతనాలు చెల్లింపుకై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. జిహెచ్ఎంసి లో విలీనమైన కార్మికులకు జిహెచ్ఎంసి చెల్లిస్తున్న వేతనాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులకు 08 గంటల పని విధానం అమలు చేయాలని, రెయిన్ కోట్లు, స్వెటర్లు, సబ్బులు, బట్టలు ఇతర సామాగ్రిని అందజేయాలన్నారు. వివిధ భాగాల్లో పనిచేస్తున్న కార్మికుల విద్యార్హత, వృత్తి నైపుణ్యతను గుర్తించి వారికి జవాన్లుగా, డ్రైవర్లుగా, సానిటరీ ఇన్స్పెక్టర్ గా, కంప్యూటర్ ఆపరేటర్లుగా ప్రాధాన్యత ఇచ్చి ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. రాత్రిపూట డ్యూటీ చేసే కార్మికులకు ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పించాలని పని ప్రదేశాల్లో రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని, కార్మికులు మరణిస్తే దహన సంస్కారాలకు ఖర్చుల నిమిత్తం 30000 రూపాయలు ఇవ్వాలని కోరారు. వయసు పైబడిన, అనారోగ్యానికి గురైన, చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలని సర్కులర్ ఇచ్చారు కానీ వారి స్థానాలను రీప్లేస్ చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. మున్సిపల్ కార్మికులందరికీ మొదటి ప్రాధాన్యతనిచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని, పెరుగుతున్న పట్టణ విస్తరణకు అనుగుణంగా కొత్త సిబ్బందిని నియమించాలని కోరారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



## కూచిపూడి నృత్య నైవేదనం

### నమ్రత ప్రతిభా ప్రదర్శనకు ఆహ్వానం

హైదరాబాద్, మార్చి 24: శ్రీ సాయి నటరాజ కూచిపూడి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో "నమ్రత'ం కూచిపూడి నృత్య నివేదనం" కార్యక్రమం మంగళవారం సాయంత్రం 6:15 గంటలకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాభిమానులను హృదయపూర్వకంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ప్రముఖ వాగ్గేయకారులు ముత్తుస్వామి దీక్షితార్, వేదాంతం పార్వతీశం, క్షేత్రయ్య, త్యాగరాజుల కీర్తనలు, గోల్లకలాపం ప్రవేశ దారువు, జయదేవుని అష్టపది, బాలమురళీకృష్ణ తిల్లాన వంటి ప్రసిద్ధ నృత్యాంశాలు ప్రదర్శించబడనున్నాయి.

దూరదర్శన్ 'ఏ' గ్రేడ్ కళాకారిణి, సీనియర్ కూచిపూడి నిపుణురాలు డా. పి. రామాదేవి గురుత్వంలో ఈ ప్రదర్శన జరుగుతోంది. ఆమె కూచిపూడి రంగంలో విశేష సేవలందిస్తూ, పలు జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్నారు. నర్తకి నమ్రత మడల నాలుగో సంవత్సరం వైద్య విద్యార్థిని కాగా, చిన్ననాటి నుంచే కూచిపూడి నృత్యంలో శిక్షణ పొందుతూ అనేక వేదికలపై ప్రతిభ కనబరిచారు. ఇప్పటికే పలువురు అవార్డులు అందుకుని నాట్య రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ పురస్కార గ్రహీత ఉమా మహేశ్వరి దీపప్రజ్వలన చేయనుండగా, కాలికట్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డా. కె.కె. గీతా కుమారి ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఇతర ప్రముఖులు కూడా పాల్గొననున్నారు.




## సీనియర్ వైల్డ్‌లైఫ్ బయాలజిస్ట్ దౌడగిరి మహేందర్ రెడ్డికి బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు

సికింద్రాబాద్, మార్చ్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి): అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ లో సీనియర్ వైల్డ్ లైఫ్ బయాలజిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న దౌడగిరి మహేందర్ రెడ్డి బెస్ట్ ఎంప్లాయ్ అవార్డ్ అందుకున్నారు. ఈ అవార్డును ఆయన తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ అకాడమీలో వరల్డ్ ఫారెస్ట్ డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పర్యావరణ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ మరియు ఐఎఫ్ఎస్ అధికారిని డాక్టర్ సువర్ణ చేతుల మీదుగా అందుకున్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ లోని వన్యప్రాణుల సంరక్షణలో విశేష సేవలు అందిస్తున్నందుకు గాను రాష్ట్ర అటవీ శాఖ ఆధ్వర్యంలో ఈ అవార్డును ఆయనకు అందించారు. మహేందర్ రెడ్డి తమిళనాడులోని భారతిదాసన్ యూనివర్సిటీ నుండి వైల్డ్‌లైఫ్ బయాలజీలో ఎంఎస్సీ పూర్తి చేశారు. 2012లో పీజీ పూర్తి చేసిన ఆయన తన కెరీర్‌ను వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ లో ప్రారంభించి సుమారు ఒక సంవత్సరం అనుభవం సంపాదించారు. తరువాత 2013 నుండి 2018 వరకు హైదరాబాద్‌లోని సిసిఎంబి లోని లేబరేటరీ ఫర్ ద కన్వర్జేషన్ ఆఫ్ ఎందంగెరేడ్ స్పీసీస్ లో పనిచేశారు. అక్కడ వన్యప్రాణుల వ్యాధులపై అధ్యయనం, పులుల జనాభా అంచనా వంటి కీలక ప్రాజెక్టుల్లో భాగమై దేశంలోని పలు టైగర్ రిజర్వ్‌లను సందర్శించారు. 2018 ఆగస్టు నుండి తెలంగాణ అటవీశాఖలో చేరి అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ లో సీనియర్ వైల్డ్‌లైఫ్ బయాలజిస్ట్‌గా సేవలందిస్తున్నారు. మన్ననూర్ రేంజ్‌లో ఇండియన్ మౌస్ డియర్ పునరావాస (సాఫ్ట్ రిలీజ్ సెంటర్) ప్రాజెక్ట్‌పై పనిచేయడంతో పాటు, పులులు, సహ-భక్షకులు మరియు ఆహార జంతువుల మానిటరింగ్‌లో కీలక పాత్ర పోషిస్తున్నారు. టైగర్ జనాభా అంచనాల్లో ఫేజ్-3 మరియు ఫేజ్-4 మానిటరింగ్ కార్యక్రమాల్లో ఆయన సేవలు విశేషంగా నిలిచాయి. ఈ క్రమంలో ఏఐటీఈ సెన్సస్ సర్వే మరియు ఫేజ్-4 టైగర్ మానిటరింగ్ సమయంలో ఉత్తమ ఉద్యోగి అవార్డులు అందుకున్నారు. అంతేకాకుండా, గ్లోబల్ టైగర్ డే సందర్భంగా వన్యప్రాణి సంరక్షణకు చేసడే కృషికి ప్రశంసలు అందుకున్నారు. అలాగే ఓల్డ్ ఫారెస్ట్ డే సందర్భంగా తెలంగాణ అటవీశాఖ మంత్రి కొండ సురేఖ మరియు పీసీసీఎఫ్, డా. సువర్ణ చేత ప్రశంసాపత్రం అందుకున్నారు. వన్యప్రాణి సంరక్షణలో నిబద్ధతతో పనిచేస్తున్న మహేందర్ రెడ్డి, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ అభివృద్ధికి కీలకంగా మారారని అధికారులు తెలిపారు.

## తుకారం గేట్ పోలీస్ స్టేషన్‌ను కొనసాగించాలి

### సికింద్రాబాద్ జోన్ డిసిపికి సిపిఐ ఆధ్వర్యంలో వినతి



సికింద్రాబాద్, మార్చి 24 (వాయిస్ టుడే ప్రతినిధి): తుకారంగేట్ పోలీస్ స్టేషన్ ను గతంలో మాదిరిగా యధా విధిగా కొనసాగించాలని సికింద్రాబాద్ జోన్ డిసిపి రక్షితమూర్తి కి సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ..అడ్డగుట్ట సమస్యలను దృష్టిలో ఉంచుకొని , తుకారంగేట్ పిఎస్ ను కొనసాగించాలని నెలల తరబడి ఆందోళనలు కొనసాగిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు రేపు, మాపు అంటూ జాప్యం చేస్తున్నారని దృష్టికి తీసుకెళ్లా మన్నారు. అడ్డగుట్ట పరిధిని లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోకి మార్చడం మూలాన సమస్యలు వచ్చినప్పుడు పోలీస్ స్టేషన్ సంప్రదించాలంటే మూడు కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుందని, సరైన రవాణా సౌకర్యం లేకపోవడం వలన రాత్రి సమయంలో వృద్ధులు ,మహిళలు ఇబ్బందులు పడుతున్నారని బస్తీలలో సాధారణ క్రైమ్ రేట్ ఎక్కువ గా ఉంటుందను అన్నారు. పోలీస్ స్టేషన్ లేకపోవడం వలన క్రైమ్ రేట్ మరింత పెరిగే అవకాశం ఉందని వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకోనీ సత్వరమే సమస్యను పరిష్కరించాలని డీసీపీ ని కోరడం జరిగిందన్నారు. దీనికి గాను డీసీపీ సానుకూలంగా స్పందించి త్వరలోనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారన్నారు.

### రేపు జరగబోయే నిరసన దీక్షకు ను జయప్రదం చేయండి.

తుకారం గేట్ పోలీస్ స్టేషన్ ను కొనసాగించాలికోరుతూ ప్రభుత్వ నిర్లక్ష్యమును ను నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో రేపు తుకారాం గేట్ లేబర్ అడ్డా పైన నిర్వహించే దీక్షకు

రాజకీయ పార్టీలు, ప్రజాస్వామిక, ప్రజా సంఘాల నాయకులు తమ సంఘీభావాన్ని తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొమురెల్లి బాబు, పాకాల యాదగిరి, గౌరీ నాగరాజ్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
బుధవారం 25 మార్చి 2026

# ప్రభుత్వ, భూదాన భూముల్లో నివసిస్తున్న పేదలకు తీక్షణమే పట్టాలివ్వాలి



**గుడిసెలను తొలగించాలని చూస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తాం**

**సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు...**

సికింద్రాబాద్, మార్చ్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి): పేదలకు చెందాల్సిన భూదాన, ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు తక్షణమే పట్టాలను ఇవ్వడంతో పాటు ఆ స్థలాల్లో ఇళ్లు కట్టుకోవడానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ.5లక్షలు మంజురూ చేయాలని సిపిఐ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అలాకాకుండా గుడిసెలను తొలగించాలని చూసినా, ఈ భూములను పెద్దలకు ధారదత్తం చేయాలనుకున్నా ప్రతిఘంటిస్తామని హెచ్చరించింది. ఈ మేరకు మంగళవారం ఇంద్ర పార్క్ వద్దగల ధర్నా చౌక్ లో సిపిఐ రాష్ట సమితి ఆధ్వర్యంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, భూదాన భూముల్లో గుడిసెలు వేసుకున్న నివసిస్తున్న పేదలకు తక్షణమే ఇళ్ల పట్టాలను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన చలో అసెంబ్లీలో భాగంగా మహా ధర్నా చేపట్టారు. సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,సిపిఐ ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం లు హాజరై మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు రావి నారాయణ రెడ్డి తన వందలాది ఎకరాల తన సొంత భూమిని పేదలకు పంపిణీ చేయడం ద్వారా సూర్తితో భూదాన ఉద్యమం ద్వారా సేకరించిన లక్షలాది ఎకరాల ఆ భూములు పేదలకు దక్కాల్సిందేనని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వం పేదల గుడిసెలను తొలగించేందుక యత్నిస్తే సిపిఐ సహించబోదని స్పష్టం చేశారు. ఇళ్ల స్థలాలు దక్కేంతవరకు ఇంటే భూమిపై లేకపోతే జైళ్లుకైనా సిద్ధమన్నారు. ప్రభుత్వం కేసులు పెట్టినా, లాఠీ ఛార్జీలు చేసినా అదిరేది బెదిరేది లేదని పేర్కొన్నారు. సిపిఐ అధ్వర్యంలో గుడిసెలే వేయకపోతే ఇప్పటికే మరిన్ని ఎకరాల భూములు అన్యాక్రాంతం అయ్యేవన్నారు. ప్రభుత్వ , భూదాన భూములు గుడిసెలు వేసుకుంటే తొలగిస్తున్న ప్రభుత్వం అదే బడా బడ రాజకీయా నాయకులు, కార్పొరేట్ శక్తులు ప్రభుత్వ, భూదాన, చెరువు శిఖం భూములను కొల్లగొట్టిన వారి జోలికి మాత్రం వెళ్లడం లేదన్నారు. నగరానికి బతుకు దెరువు కోసం వచ్చిన నిరుపేదలకు తక్షణమే ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వానికి అనేక సార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదు, అందుకే ఓడిపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇదే వైఖరి అవలంభిస్తే అదే గతి పడుతుందన్నారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్ల కేటాయింపులు పారదర్శకంలోపించిందన్నారు. కేవలం కాంగ్రెస్ కార్యకర్తలు మాత్రమే ఇళ్లను కేటాయిస్తున్నారని వెంటనే ఆ పద్దతి మార్చుకోవాలని అర్హులైన పేదలకు ఇళ్లను కేటాయించాలని లేకపోతే గ్రామ సభల్లో ఎక్కడికక్కడ నిలదీస్తామని హెచ్చరించారు. అదేవిధంగా ప్రభుత్వ , భూదాన భూముల్లో గుడిసెలువేసుకున్న నిరుపేదలు ముఖ్యమంత్రి ప్రత్యేక కోటా కింద ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ, భూదాన భూముల్లో గుడిసెలు వేసుకున్న నివసిస్తున్న నిరుపేదలకు ఆ స్థలాలు దక్కే వరకు సిపిఐ విశ్రమించబోదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి , ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. ప్రభుత్వం దుందుడుగు చర్యలకు పాల్పడితే అడ్డుకోవడనికి అవసరమైతే సిపిఐ న్యాయకత్వం ఆ గుడిసెల్లోనే నివాసం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. గుడిసె వాసుల పోరాటం వృద్ధా కాబోదని, ఏ లక్ష్యంగా కోసం చలో అసెంబ్లీకి తరలి వచ్చారో వారి ఆశయాలన్ని ఎర్రజెండా వెలుగులో అన్ని సాధించబడుతాయని స్పష్టం చేశారు. పేదవాడికి ఎర్ర జెండాకు ఉన్న అనుబంధాన్ని ఎవరూ వీడదీయలేరని, కష్టం వస్తే పేదలకు కాదు, ఇప్పుడు మేధావులకు , ధనికులకు కూడ ఎర్రజెండాయే గుర్తు వస్తోందన్నారు. నాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిదే భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసమన్నారు. 5వేల మంది రక్త తర్పణంతోనే ఈనాడు మనం అనుభవిస్తున్న తెలంగాణ అన్నారు. లక్షలాది ఎకరాల ప్రభుత్వ, భూదాన భూములను భూదోపిడిదార్లు కొల్లగొట్టిన భూములను ప్రభుత్వ తిరిగి స్వాధీనం చేసుకుంటే రెండు, మూడు బడ్జెట్లకు సరి పోను నిధులు సమకూరుతాయని పేర్కొన్నారు. గుడిసెవాసులకు తక్షణమే పట్టాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు.

గుడిసెల్లో నివసిస్తున్నవారు పేదలు కాదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అనుమానం ఉంటే తేల్చేందుకు సబ్ కమిటీ వేయాలని, మురికివాడల చట్టం ప్రకారం మూడేళ్లగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్న నిరుపేదలకు చట్ట ప్రకారం కనీసం సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాని దేనని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటి నరసింహ స్పష్టం చేశారు. పొట్ట కూడి కోసం కడుపు చేత పట్టుకుని నగరాలకు వలస వచ్చిన నిరుపేదలు గజం స్థలం కొనలేక, ఇళ్ల కిరాయి కట్టలేక కనీసం సౌకర్యాలు కూడ నోచుకోకుండ గుడిసెలు వేసుకున్ని నివసిస్తున్నారన్నారు. హైదరాబాద్ మహానగరంలో 5లక్షలకు పైగా గుడిసెలు వేసిన చరిత్ర సిపిఐ దన్నారు. పేదలకు న్యాయం చేయకపోతే రాబోయే మూడు కార్పోరేషన్ల ఎన్నికలతో సిపిఐ తన సత్తా ఏమిటో చూపుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని భూ పోరాటాలు సిపిఐకి కొత్త కాదని, వాటిని సాధించుకునేవరకు ఉద్యమిస్తునే ఉంటుందని సిపిఐ ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం స్పష్టం చేశారు. పేదలు వేసుకున్న గుడిసెలను తొలగించేందుకు అనేక కుట్రలు చేసినా, చివరికి తగలబెట్టినా అదరక బేదరక దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 80 ఏళ్లు గడుస్తున్నా పేదవాడికి ఉండడానికి ఇళ్ల లేకపోవడం ఈ ప్రభుత్వాలు సిగ్గు పడాలాన్నారు. పేదల ఇళ్లకోసం అనేక అకాంక్షలను విధిస్తున్న ప్రభుత్వం అదే బడాబాబుల ప్రభుత్వ భూములను కబ్జా చేసి పెద్ద పెద్ద భవనాలు నిర్మించుకున్నా అటు వైపు కన్నేతి చూడడం లేదన్నారు. అక్రమణ పేరుతో పేదల మధ్య తరగతి ఇళ్లను తొలగిస్తున్నా హైడ్రా అదే పెద్దలు నిర్మాణాలను జోలికి వెళ్లడం లేదన్నారు. గుడిసెల వాసుల పట్టాల కోసం శాసనమండలిలో ప్రభుత్వాన్ని నిలదీయడంతో పాటు ప్రజా ఉద్యమాలను నిర్మిద్దామన్నారు.

ఇళ్ల స్థలాలు సాధించుకునే వరకు ఎర్రజెండా దించేది లేదనీ,పేదలు గజం స్థలం కోసం ఏళ్ల తరబడిగా పోరాటాలు చేయాల్సి వస్తోందని, దానిని సాధించుకునే వరకు ఎర్రజెండా దించేది లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం బంగారు తెలంగాణ అంటే ఒ బతుకు తెలంగాణ కావాలని నినదించిన ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. సమాజిక సర్వే చేపట్టిన అర్హులైన పేదలందరికీ ఇళ్ల పట్టాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్యపద్మ మాట్లాడుతూ ప్రభుత్వం మాటాలు ఒక్కటి, చేతలు మరొక్కటి ఉంటున్నాయన్నారు. ఇళ్లు లేని పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తామన్న ప్రభుత్వం మరి ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న వారికి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇందిరమ్మఇళ్ల కేటాయింపులపై ప్రభుత్వం తక్షణమే శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేశ్, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి బి.స్టాలిన్, సిపిఐ హనమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాషామియా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రవీంద్రచారి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల సభ్యులు రామస్వామి, తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఎన్.జ్యోతి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బీసీ రక్షణ చట్టం తీసుకురండి

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం**



హైదరాబాద్,మార్చి 24: ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో వివక్ష, హింసల నుండి బీసీలను కాపాడేందుకు ఎస్సీ, ఎస్టీల చట్టం తరహాలో బీసీ రక్షణ చట్టం తీసుకురావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన కాచిగూడలో మీడియాతో మాట్లాడుతూ సమాజంలో మెజారిటీగా ఉన్నప్పటికీ, బీసీ వర్గాలకు తగినంత చట్టపరమైన రక్షణ లేక సామాజిక వివక్ష, వేధింపులు, హింసను ఎదుర్కొంటూనే ఉన్నాయని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయమై అసెంబ్లీలో సమగ్ర చర్చ జరిపి, ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే బీసీ ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నేతలు సూర్యనారాయణ, జెల్లా నరేంద్ర, సునీల్, మరపంగు వెంకన్న, కర్నాటి లోకేష్. తదితరులు పాల్గొన్నారు.




## కవిత డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

ఖమ్మం మార్చ్ 24 (వాయిస్ టుడే): స్థానిక కవిత డిగ్రీ కళాశాల ఖమ్మం నందు మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్(రక్తదాన శిబిరం) నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రాధాకృష్ణమూర్తి మరియు పిజి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రోజా రాణి మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని ప్రతి ఒక్కరు కూడా రక్తదానంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఖమ్మం టూ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ గారు ఖమ్మం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ గారు మరియు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ రక్తదానంపై వాలంటీర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 50 మంది వాలంటరీగా బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని రక్త దానం చేశారు. జిల్లా చీూ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు గారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని వాలంటీర్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చీూ పి. ఓ, లు పి. ఎస్ కే జానీ మియా సిహెచ్ రాజేశ్వరరావు మరియు చీజజ క్యాండిడేట్స్ మరియు అధ్యాపక అధ్యాపక ఇతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్ళందరినీ కూడా అభినందించారు.



## నాగార్జునసాగర్‌లో ఎస్ పి ఎఫ్ ఆధ్వర్యంలోరక్తదాన శిబిరం

**డిజి స్వాతి లక్రా,డిఐజి మాధవరావు ఆదేశాలతో శిబిరం**

**వైద్య బృందం పర్యవేక్షణలో విజయవంతంగా రక్త సేకరణ**

**స్ఫూర్తిగా నిలిచిన ఎస్పీఎఫ్ విభాగాలు**

నాగార్జునసాగర్ మార్చి 24 (వాయిస్ టుడే): సాధారణంగా పోలీస్ అంటే శాంతిభద్రతలు, పహారా,క్రమశిక్షణ మాత్రమే గుర్తొస్తాయి. కానీ,ఆ యూనిఫాం వెనుక కరుడుగట్టిన క్రమశిక్షణే కాదు,కరుణతో నిండిన గుండె కూడా ఉంటుందని నాగార్జునసాగర్ ఎస్పీఎఫ్ సిబ్బంది నిరూపించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ 99 లో భాగంగా వారు నిర్వహించిన రక్తదాన శిబిరం,కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా ఒక సామాజిక బాధ్యతగా సాగింది. తెలంగాణ ఎస్పీఎఫ్ డీజీ స్వాతి లక్రా,జోన్ డి.ఐ.జి ఆర్.మాధవరావు పిలుపు మేరకు నాగార్జునసాగర్ ఎస్ పి ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ విజయ్ భాస్కరరావు,ప్రాజెక్ట్ ఆర్ఐ శ్రీనివాసరావు,జెన్కో ఆర్ఐ ప్రతాప్ నాయుడు,రక్తదాన శిబిరని ఏర్పాటు చేశారు.సాగర్ ప్రాజెక్టును,జెన్కో ప్లాంటుల భద్రతా సిబ్బంది,మంగళవారం కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో రక్తా దాతలయ్యారు.ఈ సందర్భంగా ఎస్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ విజయ్ భాస్కరరావు మాట్లాడుతూ మనిషి ప్రాణాన్ని రక్షించే రక్తాన్ని ఏ ఫ్యాక్టరీలోనూ తయారు చేయలేం.అది కేవలం తోటి మనిషి ఇచ్చే దానంతోనే లభిస్తుంది.

రక్తదానం చేయడం వల్ల శరీరంలో కొత్త రక్తం ఉత్పత్తి అయి,దాతలు మరింత చురుగ్గా ఆరోగ్యంగా ఉంటారు.సమాజంలో ప్రతి ఒక్కరూ ఈ అవగాహన పెంచుకోవాలని పెట్టుకున్నారు,రక్తదాతల ఉత్సాహాన్ని చూసి మహారాజుల సేవా సంఘం సభ్యులు కూడా తోడయ్యారు.రక్తదానం చేసిన వారికీ సంఘం ప్రతినిధులు పండ్లు,పండ్ల రసాలు అందించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ హరికృష్ణ,డాక్టర్ జయంత్ వైద్య సేవలు అందించారు.ఎస్పీఎఫ్ ఆర్.ఐ.లు శ్రీనివాసరావు,ప్రతాప్ నాయుడు,ఎస్.ఐ.లు రఘు బాబు,వెంకటేశ్వర్లు ముందుండి సిబ్బందిని నడిపించారు.వీరికి తోడుగా నర్సింగ్ సూపర్డెంట్ పాలినా,ల్యాబ్ టెక్నీషియన్లు రాజు,వీరబాబు,బి.దుర్గయ్య, మరియు మహారాజుల సేవా సంఘం సభ్యులు భద్రయ్య,నకులరావు,ఉమేష్ బాబు,సప్తగిరి తదితరులు పాల్గొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం దొరకక ఇబ్బంది పడే ఎంతో మంది బాధితులకు ఈ శిబిరం ద్వారా సేకరించిన రక్తం ప్రాణభిక్ష పెట్టనుంది.సాగర్ ఎస్పీఎఫ్ సిబ్బంది చేసిన ఈ కృషి మిగతా విభాగాలకు,యువతకు ఆదర్శప్రాయంఅని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.






## అటల్ & కలాం క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్

**యువతకు స్ఫూర్తినిచ్చిన మిద్దెల జితేందర్**

మహేశ్వరం నియోజకవర్గం, రంగారెడ్డి జిల్లా (వాయిస్ టుడే) : అటల్ & కలాం క్రికెట్ టోర్నమెంట్‌ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, యువతను ఉద్దేశించి ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా జితేందర్ మాట్లాడుతూ, దేశ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, పట్టుదల, టీమ్ స్పిరిట్, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని చెప్పారు. మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజపేయి మరియు భారత రత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వంటి మహనీయుల ఆశయాలను స్మరించుకుంటూ, వారి మార్గదర్శకత్వంలో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

అలాగే తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన తెలిపారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడాకారులను ప్రోత్సహించేలా వివిధ పథకాలు, మౌలిక వసతులు అందుబాటులోకి తెస్తున్నారని వివరించారు. ఈ టోర్నమెంట్ వంటి కార్యక్రమాలు యువతలో ఆరోగ్యకరమైన పోటీ వాతావరణాన్ని సృష్టించడంతో పాటు, చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచి సానుకూల దిశగా నడిపిస్తాయని జితేందర్ అభిప్రాయపడ్డారు. క్రీడలతో పాటు విద్య, సామాజిక సేవలో కూడా యువత ముందుండాలని సూచించారు. కార్యక్రమంలో పేజ్ కాలేజ్ ప్రిన్సిపాల్ భాస్కర్ బండి సురేందర్, స్థానిక నాయకులు, క్రీడాకారులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందిస్తూ, పాల్గొన్న అన్ని జట్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## ముదిగొండలో ఘనంగా మై భారత్ 'యువ మండల్ వికాస్ అభియాన్'




ముదిగొండ మండలం మార్చి 24 (వాయిస్ టుడే): మై భారత్ ఖమ్మం విభాగం ఆధ్వర్యంలో డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల ఆదేశాల మేరకు, అకౌంట్స్ అండ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కమరతపు భానుచందర్ సహకారంతో ముదిగొండ మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవన్‌లో 'యువ మండల్ వికాస్ అభియాన్' కార్యక్రమాన్ని ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షులు చింతమాల పాపయ్య ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు; ఈ కార్యక్రమంలో భాగంగా ముదిగొండ, మధిర, కూసుమంచి, సత్తుపల్లి, ఏన్కూరు, కల్లూరు మండలాల్లోని యువతకు మై భారత్ పోర్టల్ యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి వారితో రిజిస్ట్రేషన్లు చేయించడమే కాకుండా, రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్న యువతకు సంస్థ తరఫున స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు; ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపిఎం డి. సత్యనారాయణ మరియు ప్రోగ్రామ్ ఆఫీసర్ కె. భానుచందర్ హాజరవగా, యువజన సంఘం అధ్యక్షులు చింతమాల పాపయ్య, వి. శ్రీకాంత్, లెనిన్ నరసయ్య, వాలంటీర్లు రోహిత్, నరేందర్ తో పాటు మహిళా సంఘాలు, యువజన సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో యువతీ యువకులు పాల్గొని ఈ అభియాన్‌ను విజయవంతం చేశారు.

# డ్రగ్స్ రహిత సమాజమే మన అందరి ధ్యేయం




## - పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ముదిగొండ, మార్చి 24 వాయిస్ టుడే: మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మించడమే మన అందరి లక్ష్యం కావాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పిలుపునిచ్చారు. 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ముదిగొండ మండలం మేడేపల్లి గ్రామంలో నిర్వహించిన మత్తు పదార్థాల నియంత్రణ అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే తీవ్రమైన శారీరక, మానసిక మరియు సామాజిక అనర్థాలను యువత గుర్తించాలని కమిషనర్ సూచించారు. ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాలకు దూరంగా ఉంటేనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ప్రస్తుతం ఆల్కహాల్ సేవించడం ఒక ఫ్యాషన్‌గా మారిందని, ఇది ఎంతమాత్రం




మంచిది కాదని ఆయన హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలు మరియు వారి స్నేహితుల తీరుపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. విద్యార్థులు చెడు స్నేహాలకు దూరంగా ఉండి కేవలం విద్యపైనే దృష్టి కేంద్రీకరించాలని హితవు పలికారు. ఎక్కడైనా గంజాయి సాగు లేదా డ్రగ్స్ విక్రయాలకు సంబంధించి సమాచారం తెలిస్తే తక్షణమే టోల్ ఫ్రీ నంబర్ 1908 కు లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా రూపొందించిన పోస్టర్లను కమిషనర్ ఆవిష్కరించారు. అనంతరం సదస్సులో పాల్గొన్న వారందరితో కలిసి డ్రగ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, నార్కోటిక్ ఏసీపీ సోమనాథం, సీఐ మురళి, ఎస్సై సంతోష్,న్యూ లక్ష్మీపురం సామాజిక సేవా కార్యకర్త ఖాసీం బాబు, సామినేని వెంక టేశ్వరరావు, సర్పంచులు చెరుకుపల్లి జగన్నాథం (మేడిపల్లి), తోట వెంకటేశ్వర్లు (కట్టుకూరు), కందుల బాలచందర్ (వెంకటాపురం), ముదిగొండ సర్పంచ్ ఉపేందర్ మరియు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులైనవేళ

ఝరాసంగం (వాయిస్ టుడే) : మండల కేంద్రంలోని విజ్ఞాన జ్యోతి మోడల్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. స్వయంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు చెప్పడం వల్ల వారి ప్రతిభను వెల్లికి తీయడం జరుగుతుందని విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవచ్చని పాఠశాల కరస్పాండెంట్ నాగన్న పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులుగా ఎం మహేష్, ఉపాధ్యాయులుగా సన్నీ, వేణుమాధవ్, రిషికేష్, వర్షిత్, నారాయణరెడ్డి, వరుణ్ గౌడ్, ఆకాష్, నరేష్, టి సౌమ్య, జి. శ్రీవాణి, సిహెచ్ నక్షత్ర, సిహెచ్ కీర్తన, ఆయేషా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్వేత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## శ్రీ అడెల్లీ మహా పోచమ్మ ఆలయ హుండీ లెక్కింపు

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 24: నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ అడెల్లి మహా పోచమ్మ దేవాలయం హుండీ లెక్కింపునాకు పోలీస్ పర్యవేక్షణలో 15 హుండీ ల లెక్కింపులో నగదు రూపాయలు 53లక్షల 97 వేల 520 రూపాయలు రాగ మిశ్రమ బంగారం 125-490 గ్రాములు,వెండి 3కేజీల వచ్చినట్లు ఆలయ కార్యానిర్మాణ అధికారి కె.భూమయ్య, పరిశీలికుడు జి.వేణుగోపాల్ గుప్తా తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సింగం భోజాగౌడ్, ధర్మకర్త మండలి సభ్యులు,అర్చకులు,అడెల్లి సారంగాపూర్,కౌట్ల,స్వర్ణ,ప్రాంతాల గ్రామస్తులు పాల్గొన్నారు.



## రైతు భరోసా పై కాంగ్రెస్ నాయకుల పాలాభిషేకం

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 24: నిర్మల్ జిల్లా తాండూర్ మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. రైతులకు రైతు భరోసా డబ్బులు విడుదల చేయడంపై వారు హర్షం వ్యక్తం చేశారు రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## సంఘ భవనానికి స్థలం కేటాయించాలని వినతి



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 24: నిర్మల్ జిల్లా కేంద్రంలో మాదిగ ఉద్యోగుల సమైక్య భవనానికి స్థలం కేటాయించాలని కోరుతూ నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావుకు డిసిసి ప్రధాన కార్యదర్శి గాజుల రవి కుమార్ నేతృత్వంలో మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల సమావేశానికి సంఘ భవనం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి స్థలాన్ని కేటాయించేలా చూస్తానని వారికి హామీ ఇచ్చారు. ఇందులో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లింగన్న, లక్ష్మణ్, కోశాధికారి ముత్యం, భీమయ్య, రాజేశ్వర్ తదితరులున్నారు.




## చించోలి బి గ్రామపంచాయతీనీ సందర్శించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 24: నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో చించోలి బి గ్రామపంచాయతీ సందర్శించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి సకాలంలో ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని మరియు ఇంటి నిర్మాణానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు ఇంకా మిగతా వాటిని కూడా త్వరగా పూర్తి చేసుకోవాలని అన్నారు. వీరి వెంట తహసిల్దార్ సంధ్యారాణి ఎంపీడీవో లక్ష్మీకాంత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామివారిని దర్శించుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్

ఝరాసంగం (వాయిస్ టుడే): జహీరాబాద్ నియోజకవర్గంలోని ఝరాసంగం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామివారిని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్ మంగళవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. ఝరాసంగం.సర్పంచ్ వినోద్ బాల్‌రాజ్, మాజీ ఎంపీపీ సంగమేశ్వర్ పాటిల్, మాజీ సర్పంచ్ జగదీశ్వర్ పాటిల్ జోనగాం, మాజీ ఎంపీటీసీ విజేందర్ రెడ్డి, ఝరాసంగం టౌన్ అధ్యక్షులు ఏజాజ్ బాబా, ఆలయ మాజీ ధర్మకర్త నాగేశ్వర సజ్జన్, వార్డ్ మెంబర్ ప్రకాశ్, నరసింహులు, , సంగన్న. ముదిరాజ్ దశరథ్. తదితరులు పాల్గొన్నారు.



## నాలుగో వార్డు అభివృద్ధికి కృషి చేస్తా

**పల్పనూరు గ్రామపంచాయతీ నాల్గవ వార్డు సభ్యులు హరీష్**

నర్సాపూర్ (వాయిస్ టుడే): హత్నూరమండల పరిధిలోని పల్పనూరు గ్రామపంచాయతీలో గల నాలుగో వార్డ్ లో మంగళవారం నాడు తన సొంత నిధులతో నాలుగో వార్డ్ ప్రజలు రోడ్డు లేనందువలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న నాలుగో వార్డుసభ్యులు హరీష్ తన సొంత నిధులతో మొరం వేయించి రోడ్డు నిర్మాణానికి బాట వేశారు ఈ సందర్భంగా నాలుగో వార్డ్ సభ్యులు హరీష్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి గ్రామస్తుల సహకారంతో నాలుగో వార్డ్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు ఎన్నికల ముందు నాలుగో వార్డ్ ప్రజలకు ఇచ్చిన హామీలు విడతలవారీగా ప్రతి ఒక్కటి నెరవేరుస్తానని ఆయన తెలిపారు కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు నాలుగో వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి నెట్ బాల్ కి ఎంపికైన టీజీ జెన్కో డిఏవి హై స్కూల్ విద్యార్థి



నాగార్జునసాగర్ మార్చి 24 (వాయిస్ టుడే) : పైలాన్ జెన్కో కాలనీలోనిడిఏవి హై స్కూల్ లో ఉన్నత పాఠశాలలో చదువుతున్న దొరై సాత్విక్ రాజ్ 9వ తరగతి విద్యార్థి 38వ జూనియర్ జాతీయ నెట్బాల్ ఛాంపియన్షిప్ బాలురు విభాగంలో మార్చి 27నుండి 29 వరకు ఉత్తర ప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్, జౌలాలోని శ్రీ ప్యారేజీ మహారాజ్ స్పోర్ట్స్ అకాడమీలో జరగనున్న 4వ ఫాస్ట్5 జూనియర్ జాతీయ నెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ కొరకు తెలంగాణ నెట్‌బాల్ జట్టుకు ఎంపికై నాడు గత నెల ఫిబ్రవరి 20 నుండి 23 వరకు మహబూబ్నగర్లో రాష్ట్రస్థాయి నెట్ బాల్ కాంపిటీషన్ ఉత్తమ ప్రతిభ కనబరిచి బాయ్స్ టీమ్ కు జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థిని జెన్కో సీఈ మంగేష్ కుమార్ ఎస్ఈ .రఘురాం, సివిల్ ఎస్. సి రామకృష్ణారెడ్డి, ఈ ఈ సత్య శివకుమార్ డిఏవీ (ఏ ఆర్ ఓ) జి ఆర్ కె ప్రసాద్ ప్రధాన ఉపాధ్యాయులు .పవన్ కుమార్ పీఈటీసాయికృష్ణ ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని అభినందించారు.

## సాగర్ సందర్శించిన టూరిజం హాస్పిటలిటీ మేనేజ్మెంట్ విద్యార్థులు



నాగార్జునసాగర్, మార్చి,24( వాయిస్ టుడే) : అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను మంగళవారం నాడు హైదరాబాదులోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం, హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ ( నితిమ్ )విద్యార్థులు సందర్శించారు. సాగర్ స్టడీ టూర్ లో భాగంగా టూరిజం లాంచిల్లో నాగార్జునకొండ మ్యూజియం సందర్శించారు. అనంతరం బుద్ధవనములోని బుద్ధ చరితవనం, ధ్యానవనం, స్థూపవనాలనువీక్షించిన అనంతరం మహాస్తూపం సమావేశ మందిరంలో బుద్దవనం విశేషాలు తెలిపే లఘు చిత్రాన్ని వీక్షించారు. మహా స్థూపం లోని ధ్యాన మందిరంలో వీరిచే బుద్ధ వనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన ధ్యానం చేయించారు. వీరికి టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ డ్యాం,నాగార్జునకొండ,బుద్ధవనం విశేషాలను వివరించారు. వీరితోపాటు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం హాస్పటాలిటీ మేనేజ్మెంట్ సంబంధించిన ఫ్యాకల్టీలు శిరీష, మహేశ్వర్ రెడ్డి, యాదగిరి, తదితరులు ఉన్నారు.



## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలోప్రపంచ క్షయ నివారణ దినోత్సవ కార్యక్రమం

**క్షయ వ్యాధిని నిర్మూలించడానికి కలిసికట్టుగా అంకితభావంతో పనిచేయాలి**

**ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజేంద్ర**

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 24: నిర్మల్ జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజేంద్ర మాట్లాడుతూ జిల్లాలో క్షయ వ్యాధిని నిర్మూలించడానికి అందరూ కలిసికట్టుగా అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 100 రోజులపాటు జిల్లాలో గుర్తించబడిన ఒక వంద ఆరు (106) గ్రామాలలో అధిక ప్రమాదంలో ప్రజలందరికీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని క్షయ నిర్ధారణ అయినవారికి చికిత్స అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ సదవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో నిర్వాహణాధికారి డాక్టర్ పవన్ మాట్లాడుతూ వందరోజుల కార్యక్రమంలో చేపట్టవలసిన కార్యక్రమాల గురించి సిబ్బందికి వివరించడం జరిగింది. అలాగే డిప్యూటీ జిల్లా విస్తరణ మరియు మీడియా అధికారి బారె రవీందర్ క్షయ వ్యాధి లక్షణాల గురించి వ్యాధి వ్యాప్తి గురించి, నివారణ మరియు నియంత్రణ కు తీసుకోవలసిన చర్యల గురించి వివరంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఆరోగ్య పర్యవేక్షకులు, యస్ టీ ఎల్ యస్ లు మరియు ఆరోగ్య శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## సిరిసిల్లను స్వచ్ఛ సిరిసిల్లగా తీర్చిదిద్దాలి..

రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి 24 (వాయిస్ టుడే) సిరిసిల్ల పట్టణం లో పురపాలక సంఘం ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాల ను మంగళవారం రోజున పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళా చక్రపాణి పరిశీలించారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ,సిరిసిల్ల పురపాలక సంఘం పరిధి లో పరిసరాలను పరిశుభ్రం గా తీర్చిదిద్దడం కోసం అన్ని వార్డు లలో ఈ ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ప్రజలందరూ సిరిసిల్ల పట్టణాన్ని పరి శుభ్రంగా ఉంచుకోవడం లో భాగస్వాములు అవుతూ బహిరంగ ప్రదేశాల లో మురికినీటి నిర్వహణ కాలువల్లో చెత్త ను వేయకుండా తడి పొడి హాని కరమైన చెత్తలు గా వేరు చేస్తూ మున్సిపల్ యొక్క చెత్త సేకరణ వాహనాలకు అందించాలని మన మందరం కలిసి సిరిసిల్లను స్వచ్ఛ సిరిసిల్ల గా తీర్చిదిద్దాలని అదే విధంగా ఈ ఆర్థిక సంవత్సరం ముగుస్తుంది కాబట్టి ప్రజలందరూ పురపాలక సంఘానికి చెల్లించవలసిన పన్నులను సకాలంలో చెల్లించి సిరిసిల్ల అభివృద్ధి లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కౌన్సిలర్ దార్నం అరుణ లక్ష్మీనారాయణ, సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, మున్సిపల్ జవాన్లు సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ రామ నవమి కళ్యాణోత్సవానికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు

### రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

వేములవాడ, మార్చి 24 (వాయిస్ టుడే) రాజన్న క్షేత్రం లో ఈ నెల 27న జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా భారీ గా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అధికారులకు సూచించారు. ఆలయ అధికారులు, పోలీస్ అధికారుల తో కలిసి క్షేత్ర స్థాయి లో ఆలయ పరిసరాలు, శివర్చన ప్రదేశం, పార్కింగ్ ప్రదేశాలు పరిశీలించి పలు సూచనలు చేసారు.ఈ సారి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శివార్చన వేదికపై శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవం నిర్వహించనున్న నేపధ్యంలో భక్తులకు సులభంగా, సౌకర్యవంతంగా దర్శనం కల్పించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని తెలిపారు. భక్తుల భద్రతా దృష్ట్యా బ్యారికేడ్లు, కళ్యాణోత్సవం అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు ప్రత్యేక క్యూలైన్లు, పార్కింగ్ సదుపాయాలపై , సైన్ బోర్డ్స్ పై ప్రత్యేక దృష్టి సారించి, ట్రాఫిక్ రద్దీని నియంత్రించే విధంగా ప్రణాళికలు అమలు చేయాలని సూచించారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఆలయ ఈ ఈ రాజేష్, డి.ఈ రఘునందన్, రామ్ కిషన్ రావు సిబ్బంది పాల్గొన్నారు.



## జగ్జీవన్ రామ్, అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి
### రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
### ఐడీఓసీలో మహనీయుల జయంతి వేడుకల సన్నాహక సమావేశం

సిరిసిల్ల, మార్చి 24 (వాయిస్ టుడే) మహనీయులు బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీ గా చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వచ్చే నెల (ఏప్రిల్) 5 వ తేదీన బాబు జగ్జీవన్ రామ్,ఏప్రిల్ 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించ నుండగా, ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యం లో సన్నాహక సమావేశం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో మంగళవారం నిర్వహించగా ముఖ్య అతిథిగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, మహ నీయులు బాబు జగ్జీవన్ రామ్, బీఆర్ అంబేద్కర్ భారత దేశ నిర్మాణం లో అందించిన విశేష సేవలను స్మరించుకునేందుకు ఏటా వారి జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. మహనీయులు అందరి వారని పేర్కొన్నారు. ఆయా మహనీయుల జయంతి సందర్భంగా జిల్లా లోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీ ల్లో ఉన్న వారి విగ్రహాల వద్ద పారిశుధ్య పనులు ప్రతి రోజూ చేయించాలని సూచించారు. వేడుకలకు ఆయా శాఖల అధికారులు హాజరు కావాలని ఆదేశించారు. ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యం లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జయంతి వేడుకలకు ఘనమైన ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలని సూచించారు. సెస్ అధికారులు విద్యుత్ సరఫరా లో ఇబ్బంది లేకుండా చూడాలని, జిల్లా వైద్యాధికారి వైద్యులు, సిబ్బంది తో శిబిరం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ విద్యార్థుల హాస్టల్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నా మని అన్ని రెసిడెన్షియల్, హాస్టల్ లలో గీజర్ సదుపాయం కల్పించామని తెలిపారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, సౌకర్యాల పరిశీలనకు అన్ని రెసిడెన్షియల్, హాస్టల్స్, స్కూళ్లకు మండల, జిల్లా స్థాయి అధికారులను నియమించామని పేర్కొన్నారు. అనంతరం వివిధ సంఘాల ప్రతినిధులు పలు అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. సమావేశం లో అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, జిల్లా వైద్యాధికారి రజిత, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి ధాన్యం కొనుగోళ్లకు సన్నద్ధం కావాలి

### కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఉండాలి
### జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్,మార్చి 24(వాయిస్ టుడే):యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లకు అధికారులు సన్నద్ధం కావాలని,కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు.ఈ ఏడాది యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రణాళికపై జిల్లా ధాన్యం కొనుగోలు కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు.ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది యాసంగి సీజన్ లో 2 లక్షల 73 వేల 550 ఎకరాల్లో వరి ధాన్యం సాగైందని తెలిపారు. 6 లక్షల 46వేల 320 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా వేస్తున్నామని,3 లక్షల 67 వేలా 776 మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అన్నారు.జిల్లాలో ఐకెపి,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు,డిసిఎంఎస్,హాకా ద్వారా 322 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.జిల్లా పౌరసరఫరాలు, కో-ఆపరేటివ్, డిఆర్డిఓ,మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు ఇందుకు సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్, తేమయంత్రాలు, బరువుతూచే యంత్రాలు, ప్యాడి క్లీనర్లు,డ్రైయర్లు, కాలిపర్స్ వంటి సదుపాయాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని అన్నారు.పూర్తిగా పక్వానికి వచ్చిన ధాన్యం మాత్రమే కోసేలా రైతులకు, హార్వెస్టర్ల యజమానులకు అవగాహన కల్పించాలని సూచించారు.రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపు ధాన్యం,రవాణా తదితర ఏర్పాట్లు నిబంధనల ప్రకారం జరగాలని ఆదేశించారు.అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా తగిన ఏర్పాట్లు చేయాలని,లోతట్టు ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయవద్దని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ,జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగారావు, పౌరసరఫరాల సంస్థ డిఎం రజనీకాంత్,డి.ఆర్.డి.ఓ శ్రీధర్, డి.సి.ఓ రామానుజాచార్య,డిఎమ్ఓ షాబుద్దీన్ పాల్గొన్నారు.



## ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ సందర్భంగా అవగాహన ర్యాలీ

జమ్మికుంట, మార్చి 24 (వాయిస్ టుడే): ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళ వారం రోజు జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులతో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ ర్యాలీని నిర్వహించడం జరిగినది. టి బి అంతం – మన అందరి పంతం. టి బి రహీత సమాజాన్ని –నిర్మిద్దాం. టి బికి –పరీక్షలు ఉచితం. టి బి కి –మందులు ఉచితం వంటి నినాదాలతో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు,ర్యాలీ అనంతరం పాఠశాల విద్యార్థులకు డాక్టర్ వరుణ, హెల్త్ ఎడ్యుకేటర్ అడిదెల మోహన్ రెడ్డి టి బి వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించి చెప్పినారు. ఎవరికైనా రెండు వారాలకి మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవటం, రాత్రి పూట చెమటలతో జ్వరం రావటం, దగ్గులో తెమడ పడటం, అలసట వంటి మొదలగు లక్షణాలు ఉంటే వెంటనే హాస్పిటల్ కి వచ్చి పరీక్షలు చేహించు కోవాలని విద్యార్థులకు సూచించారు. వ్యక్తి గత పరిశుభ్రత పై అవగహన కల్పించినారు. వడ దెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించి చెప్పినారు. అనంతరం విద్యార్థులచే మానవహారం నిర్వహించి ,టి బి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమములో డాక్టర్ వరుణ, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యేసు మని, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం రాధ,టిబి క్లస్టర్ కోఆర్డినేటర్ తిరుపతి,ఆశా కార్యకర్త సునీత,పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన

సిరిసిల్ల, మార్చి 24 (వాయిస్ టుడే) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల శాఖ ఆధ్వర్యం లో చేనేత విగ్రహం దగ్గర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్బంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్ లోపల్లి రాజు రావు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రం లో విద్యా రంగానికి బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయించకపోవడం, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు పెండింగ్ లో ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యా రంగానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కొనసాగితే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో రాజన్న సిరిసిల్ల జిల్లా హాస్టల్ ఇన్చార్జి పూజ కార్తీక్, సిరిసిల్ల టౌన్ వైస్ ప్రెసిడెంట్ కేసరి శివ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఫన్ కిషోర్, వంశీకృష్ణ, సాయి నిఖిల్, అరుణ్, లావణ్య శృతి, స్వాతి, పావని నాయకులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు మున్సిపల్ చైర్మన్‌కు ఆహ్వానం

### ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ చైర్మన్ రామారావు



ఇల్లందకుంట, మార్చి 24 (వాయిస్ టుడే): అపర భద్రాద్రి గా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో జరుగబోయే బ్రహ్మోత్సవాలకు రావాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ కి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను జ్ఞాపికతో అందించిన దేవస్థానం చైర్మన్ ఇంగ్లే రామారావు మరియు ఆలయ ధర్మకర్తలు. ఈ సందర్భంగా చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని జమ్మికుంట మున్సిపల్ పక్షాన పారిశుద్యం మరియు భక్తుల సౌకర్యార్థం త్రాగునీటి విషయంలో మరే విషయాలలోనైనా మేము, మా పాలకవర్గం రాజకీయపార్టీలకు అతీతంగా అందుబాటులో ఉండి తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, ఆలయ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బీఎస్పీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ ప్రభుకు ఘన సన్మానం

హుజురాబాద్ మార్చి 24 (వాయిస్ టుడే): ఇటీవల బిఆర్ఎస్ పార్టీ నుండి బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) చేరి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ గా డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) ను నియమించిన సందర్భంగా సోమవారం ఆయన నివాసంలో శాలువాతో సత్కరించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు పలువురు నాయకులు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ పబ్బు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ సమస్యలు పరిష్కార దిశగా పనిచేయాలని కోరారు. బీసీ ఎస్సీ ఎస్టి మైనారిటీ అగ్రకులాల పేదలను ఏకం చేస్తూ బహుజన రాజ్యాధికార కోసం అహర్నిశలు పనిచేసే హుజురాబాద్ గడ్డను రాష్ట్రంలో ముందంజలో ఉంచాలని అన్నారు. ప్రభు నాయకత్వంలో యువకులందరూ బిఎస్పి లో చేరి బహుజన వాదాన్ని మరింత బలంగా తయారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇనుగాల సతీష్, బండి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకమైన ఓటరు జాబితా కోసమే ఎస్.ఐ.ఆర్

## రాజకీయ పార్టీలు సహకరించాలి
## జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా




కరీంనగర్,మార్చి 24(వాయిస్ టుడే): ఓటరు జాబితా పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతోనే ప్రత్యేక సమగ్ర సవరణను ఎన్నికల సంఘం చేపట్టిందని, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇందుకు పూర్తిగా సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు.(స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంలో బూత్ లెవెల్ అధికారులతో పాటు రాజకీయ పార్టీలు నియమించుకునే బి.ఎల్.ఎల పాత్ర కూడా కీలకమని అన్నారు.1951నుండి ఇప్పటివరకు 8 సార్లు ఎస్ఐఆర్ జరిగిందని చివరగా 2002 నుండి 2004 వరకు నిర్వహించారని తెలిపారు. ప్రత్యేక సమరణ ద్వారా జాబితాలో నిజమైన ఓటరు కచ్చితంగా ఉంటారని తెలిపారు.డూప్లికేట్ ఓటర్లతో పాటు మరణించిన, శాశ్వతంగా వలస వెళ్లిపోయిన,రెండు ఓట్లు ఉన్నవాళ్ల ఓట్లు మాత్రమే తొలగిస్తారని తెలిపారు. ఎవరూ అపోహకు గురి కావద్దని సూచించారు. రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్లను తప్పక నియమించుకోవాలని సూచించారు.ప్రత్యేక సమగ్ర సవరణ తరువాత ఓటు హక్కు రానివారు ఉంటే ఆక్షేపణ చేయవచ్చని తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డిఓ రమేష్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.రమణారెడ్డి (బిజెపి), అబ్దుల్లా అసీం,సయ్యద్ బర్కత్ అలీ,సయ్యద్ (ఏఐఎంఐఎం),సాదినేని శ్రీనివాస్ (బిఆర్ఎస్), ఈ.రవీందర్ (టిడిపి), నాంపల్లి శ్రీనివాస్ (బిజెపి) ఎం.వాసుదేవరెడ్డి (సిపిఐఎం), రామిడి తిరుపతిరెడ్డి, వి.నర్సింగం (ఐ.ఎన్.సి) పాల్గొన్నారు.

# కేంద్రం తెచ్చిన ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

**నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలి**

**రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్**

**జిల్లా కలెక్టరేట్ ఎదుట సిపిఎం ధర్నా**




కరీంనగర్,మార్చి 24(వాయిస్ టుడే): కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని,సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట ప్రజా సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల రైతు వ్యతిరేక విత్తన, విద్యుత్ చట్టాలు తెచ్చిందని, బహుళ జాతి సంస్థలకు ఉపయోగపడే విధంగా చట్టం రూపొందించా రన్నారు. రైతాంగాన్ని భూమి నుండి వేరు చేసే కుట్రలు చేస్తుందన్నారు.స్వాతంత్రానికి పూర్వం కార్మిక వర్గం పోరాడి సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దుచేసి,నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని ఇది ముమ్మాటికి కార్మిక వర్గాన్ని మరింత కట్టు బానిసలుగా చేసే చట్టాలే అన్నారు.మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి విబిజి రాంజీ చట్టాన్ని కొత్తగా తెచ్చారని ఇది ముమ్మాటికి వ్యవసాయ కూలీల కడుపు కొట్టి చట్టమన్నారు.యధావిధిగా పాత చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. పాత చట్టంలో నూటికి 90 శాతం నిధులు కేంద్రం ఇచ్చేదని రాష్ట్ర ప్రభుత్వం 10శాతం నిధులు ఇచ్చేదని,కొత్త చట్టంలో అందుకు విరుద్ధంగా 60 శాతం మాత్రమే కేంద్రం ఇస్తుందని 40 శాతం రాష్ట్రాలే భరించాలని చట్టం చెబుతుందన్నారు. ఇప్పటికే రాష్ట్రాలు అప్పుల్లో మునిగిపోయాయని ఇది మరింత పెను భారం కానుంది అన్నారు.ఈ చట్టానికి ప్రతి ఏటా బడ్జెట్లో కోత విధిస్తున్నారని, భవిష్యత్తులో ఈ చట్టాన్ని రద్దు చేసే దిశగా అడుగులు వేస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ దేశభక్తి పేరుతో కులాల మధ్య,మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటుందన్నారు. సామ్రాజ్యవాద అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గకుండా,దేశ ప్రయోజనాలను కాపాడడంలో కేంద్రం పూర్తిగా విఫలమైంద న్నారు. క్రూడ్ ఆయిల్ ధరలు పెరగకముందే వంట గ్యాస్ ధరలను భారీగా పెంచిందన్నారు.సామాన్యులకు, మధ్యతరగతి ప్రజలకు దరాగాథ మన్నారు. పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని,ధరలు తగ్గించి సామాన్యునికి అందుబాటులోకి తేవాలన్నారు.దేశంలో అత్యున్నత రాజ్యాంగ బద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తుందన్నారు.ఎన్నికల కమిషన్, ఈడి, సిబిఐ,ఐటీ లాంటి సంస్థలు స్వతంత్రంగా వ్యవహరించకుండా తమ జేబు సంస్థలుగా వాడుకుంటు ందన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని హామీలు కొన్ని నెరవేర్చినప్పటికీ మిగతా హామీలు నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు.6 గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.చట్టబద్ధత కల్పిస్తేనే మహిళలకు నెలకు 2,500, పెన్షన్ల పెంపు, తులం బంగారం, నిరుద్యోగ భృతి, అన్ని పంటలకు బోనస్ అందుతా యన్నారు. రిజర్వాయర్ నిర్వాసితులకు తగిన నష్ట పరిహారాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలో ఉన్న డంపు యార్డు సమస్యను పరిష్కరించాలన్నారు. రెండుసార్లు ఎంపీగా ఉన్న బండి సంజయ్ సమస్యను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైనాడన్నారు.ఆశా వర్కర్స్, అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలన ఎక్కడ కనిపించడం లేదని నిర్బంధ పాలనే కొనసాగుతుందన్నారు. ఎన్నికలకు ముందు ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రశ్నిస్తే అరెస్టులు,ఆందోళనలకు పిలుపునిస్తే నిర్బంధాలు ప్రయోగిస్తుందన్నారు.

నిర్బంధాలు ఇలాగే కొనసాగితే గత ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి కూడా పడుతుందన్నారు. కష్టజీవులు,కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై గ్రామాల్లో 10 రోజుల పాటు క్యాంపెయిన్ నిర్వహించామని,ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. భవిష్యత్తులో స్థానిక ప్రజా సమస్యలపై ఎక్కడికి అక్కడ ఆందోళన పోరాటాలు దశల వారీగా నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి, గుడికందుల సత్యం,జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునూటి శ్రీనివాస్,జి.రాజేశం,ఎడ్ల రమేష్, డి నరేష్ పటేల్, కొప్పుల శంకర్ నాయకులు మాతంగి శంకర్, గుండేటి వాసుదేవ్,వడ్ల రాజు, గజ్జల శ్రీకాంత్, కవ్వంపల్లి అజయ్, పిల్లి రవి,పుల్లెల మల్లయ్య,పున్నం రవి,గాజుల కనకరాజు, రాయికంటి శ్రీనివాస్,ఆవులరాజయ్య, మోహన్ నాయక్, దండిగారి సతీష్, ప్రభాకర్, సదానందం, కిషోర్, వినయ్, అరవింద్,రాజ్ కుమార్,అశోక్,ప్రకాష్, నవీన్, ఆకాష్,సందేశ్ పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న 9,500 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

**విద్యాశాఖకు మంత్రిని నియమించాలి**

**ఎబివిపి కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు**



కరీంనగర్,మార్చి 24(వాయిస్ టుడే): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కరీంనగర్ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేసి,విద్యాశాఖకు మంత్రిని నియమించాలి అని ఎస్ఆర్ఆర్ కళాశాల రోడ్ దగ్గర రాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా ఎబివిపి కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు మాట్లాడుతు ఒక రాష్ట్ర అభివృద్ధి విద్యపై ఆధారపడి ఉంటుందని,విద్యను బలోపేతం చేయకుండా రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు.రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.ముఖ్యంగా విద్యాశాఖకు ఇప్పటివరకు పూర్తిస్థాయి మంత్రి నియామకం జరగకపోవడం వల్ల విద్యారంగానికి సంబంధించిన అనేక కీలక నిర్ణయాలు ఆలస్యమవు తున్నాయని తెలిపారు.అందువల్ల వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యారంగ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేదంటే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్లు మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ ఆలస్యం కావడం వల్ల అనేక మంది విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువు కొనసాగించడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.కొన్ని సందర్భాల్లో ఫీజులు చెల్లించలేక విద్యార్థులు కళాశాలలకు హాజరు కాలేకపోతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని,ఇది విద్యార్థుల భవిష్యత్తుకు ప్రమాదకరమని పేర్కొన్నారు.విద్య అనేది ప్రతి విద్యార్థి హక్కు అని,ఆ హక్కును రక్షించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.కాబట్టి ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్‌లో ఉన్న అన్ని స్కాలర్షిప్లు మరియు ఫీజు రీయింబర్స్మెంట్లను విడుదల చేయడంతో పాటు విద్యారంగానికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించ కపోతే రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో విద్యార్థి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హాస్టల్స్ కో-కన్వీనర్ నందు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి,నగర కార్యదర్శి యోగేష్, కార్యకర్తలు శివ,రంజిత్,మనోజ్,ఆదిత్య, నవీన్,విద్యార్థులు పాల్గొన్నారు.

# టీపీటీఎఫ్ మహా నిరసన




సిరిసిల్ల, మార్చి 24 (వాయిస్ టుడే) తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యం లో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం రోజు స్థానిక అంబేద్కర్ చౌక్ లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు దుమాల రమనాథ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విక్కుర్తి అంజయ్య ఆధ్వర్యంలో ఈ ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దుమాల రమనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. మార్చి 20 న రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 26,674 కోట్లు కెటాయించింది. 1964లో కొఠారి కమిషన్ రాష్ట్ర బడ్జెట్ లో 30శాతం నిధులు కెటాయించాలని, నిన్నటి తెలంగాణ విద్యాకమిషన్ కూడా 18శాతం నిధులు కెటాయించాలని సిఫార్సులు చేశారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో కూడా విద్యకు 15 శాతం నిధులు కెటాయిస్తామని తెలిపారు. దానికి భిన్నంగా నేడు రాష్ట్ర ప్రభుత్వం 8.22 శాతం కెటాయించింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు వేగంగా పడిపోతున్నది, విద్యాప్రమాణాలు క్షీణిస్తున్నావని అనేక నివేదికలు గగ్గోలు పెడుతున్నవి. పాఠశాలల భౌతిక పరిస్థితులు బాగాలేక తల్లితండ్రులు ప్రైవేటుకు పరుగెడుతున్నారు. ఇట్లాంటి పరిస్థితుల్లో అరకొర నిధులతో నాణ్యమైన పూర్వ ప్రాథమిక, ప్రాథమిక, సెకండరీ విద్యను విద్యార్థులకు అందించలేమనేది వాస్తవం.2024 మార్చి నుండి ఉద్యోగవిరమణ పొందిన ఉపాధ్యాయులకు పెన్షనరీ ప్రయోజనాల విడుదలకు సంబంధించిన నిధులు ఈ బడ్జెట్ లో కెటాయించకపోవడం, టీచర్ల వివిధ రకాల ఆర్థిక బిల్లుల విడుదల కోసం ఎదురుచూస్తున్న టీచర్లకు నిరాశనే మిగలడం, విద్యారంగంలో శ్రమదోపిడీకి గురవుతున్న కాంట్రాక్టు టీచర్ల వ్యవస్థ రద్దుకోసం రాష్ట్ర అసెంబ్లీ పరిష్కారం చూపకపోవడంతో, రెండు సంవత్స రాలు గడిచిపోయినప్పటికీ నూతన పీఆర్సీ ఫిట్మెంట్ ను ప్రకటించక పోవడంతో ఉపాధ్యాయ సమాజం తీవ్ర మానసిక, ఆర్థిక ఆందోళనలకు లోనవుతున్నారు. అనివార్యమైన పరిస్థితుల్లో ప్రభుత్వ బడుల విల్లో పీఠం ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి సమానమైన విద్యకోసం 20 శాతం బడ్జెట్ ను విద్యారంగానికి కెటాయించుటకై, టీచర్ల సమస్యల పరిష్కారానికి ఈరోజు స్థానిక అంబేద్కర్ చౌక్ లో నిరసన ప్రదర్శన నిర్వహించారు.

డిమాండ్లు :1. విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో కనీసం 20 శాతం బడ్జెట్ కేటాయించాలి. 2 .పీఆర్సీ ఫిట్మెంట్ ను వెంటనే ప్రకటించాలి, బడ్జెట్లో నిధులు కెటాయించాలి.3. రిటైర్డ్ టీచర్ల పెన్షనరీ ప్రయోజనాలను ఏక మొత్తంలో విడుదల చేయాలి.4. సీపీఎస్ ను రద్దు చేయాలి, 2003 డీఎస్సీ టీచర్లకు వెంటనే పాతపెన్షన్ వర్తింపజేయాలి.5. టీచర్ల పెండింగు బిల్లులు, డీఏ లు విడుదల చేయాలి.6. విద్యా రంగం లో కాంట్రాక్టు టీచర్ల వ్యవస్థ విధానాన్ని రద్దు చేయాలి. మినిమం టైంస్కేళ్లు ఇవ్వాలి. రెగ్యులర్ పద్ధతిలో నియామకాలు చేపట్టాలి.7. కె.జి.బి.వి. మోడల్ స్కూల్, గిరిజన ఆశ్రమ, రెసిడెన్షియల్ స్కూల్ టీచర్లకు కూడా నగదు రహిత వైద్యసదుపాయాన్ని కల్పించాలి.ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి కృష్ణ చైతన్య దేవేందర్ , శ్రీధర్ , వాసుదే వరావు, తిరుపతి రామచంద్రం, బస రాజేందర్ కృష్ణ వేణు బండి ఉపేందర్ మధుసూదన్, రజినీ రాణి, ఎల్లారెడ్డి, రిటైడు ఉపాధ్యాయులు పురుషోత్తం వెంకన్న, బొజ్జ కృష్ణ శ్రీనివాస్ వీర్నపల్లి బాధ్యులు శ్రీనివాస్ సుల్తాన్ శ్రీనివాస్, సంతోష్ శ్రీరామదాసు శ్రీనివాస్ కదిరి శ్రీనివాస్ సతీష్, ఎల్లారెడ్డి, బూర భాస్కర్ శ్రీపతి భూమేష్ సిద్ధంశెట్టి శ్రీనివాస్ , రవీందర్ లక్ష్మీనారాయణ చకినాల భాస్కర్ పరమేశ్వర్ దేవయ్య చంద్రం సార్ మొదలవారు పాల్గొన్నారు.



## గ్యాస్ సరఫరాలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**గృహ వినియోగదారులకు ఇబ్బందులు రావొద్దు: జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

కరీంనగర్,మార్చి 24(వాయిస్ టుడే):ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి గ్యాస్ సరఫరా చేయాలని,నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. సీతారాంపూర్ లోని నిర్మల భారత్ గ్యాస్ ఏజెన్సీ గోదాములో ఆకస్మిక చేశారు.గృహ వినియోగదారుల, వాణిజ్య పరమైన సిలిండర్ల బుకింగ్, స్టాక్ నిల్వలు,రోజు వారీ సరఫరా తదితర వివరాలు ఆరా తీశారు. రిజిస్టర్లు తనిఖీ చేశారు.ఆస్పత్రులకు సరఫరా అవుతున్న సిలిండర్లు, వాణిజ్యప్రమైన,గృహ అవసరాల సిలిండర్ల సరఫరా వివరాలు పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డీలర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్యాస్ సరఫరా చేయాలని ఆదేశించారు.నిబంధనలు ఉల్లంఘించినా,అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గృహ వినియోగదారులకు సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు.స్టాక్ నిలువలు,బుకింగ్ సంఖ్య తదితర వివరాలను ఎప్పటికప్పుడు పౌరసరఫరాల శాఖ కార్యాలయానికి తెలియజేయాలని డీలర్లకు సూచించారు.కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్,జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు ఉన్నారు.



## సీఎంను కలిసి అభినందించిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

మానకొండూర్,మార్చి 24(వాయిస్ టుడే): సిద్ధిపేట జిల్లా నర్మెట్ట సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "రైతు భరోసా" నిధులను విడుదల చేయడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.నర్మెట్ట బహిరంగ సభలో రైతు భరోసా కింద తొలి విడుతగా ఎకరం వరకు వ్యవసాయ భూములు కలిగి ఉన్న 70 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో 3,600 కోట్లు డబ్బు జమకానుండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.దీంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి అభినందనలు వెల్లువలా వచ్చిపడుతున్నాయి.అందులో భాగంగానే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కంటోన్మెంట్ శాసనసభ్యులు గణేష్ ప్రభృతులు మర్యాద పూర్వకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి అభినందనలు తెలియజేశారు.రైతు భరోసా నిధుల విడుదలపై ఉగాది పర్వదినాన తీపి కబురు అందించిన ప్రభుత్వం నర్మెట్ట సభలో వాటికి మీటనొక్కి విడుదల చేయడం ద్వారా మాటనిలుపుకున్నారంటూ రేవంత్ రెడ్డికి అభినందలు తెలిపారు.



## బీఆర్ఎస్‌కు మరో షాక్ కాంగ్రెస్‌లో చేరిన కొత్తపల్లి సర్పంచ్ శోభారాణి

**కండువా కప్పిన కవ్వంపల్లి సత్యనారాయణ**

తిమ్మాపూర్,మార్చి 24(వాయిస్ టుడే): మండలంలో బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగలింది.ఇటీవలనే బీఆర్ఎస్ కు చెందిన పర్లపల్లి గ్రామ సర్పంచ్ సూరం స్వప్న తన భర్త మహేందర్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరితోపాటు పర్లపల్లి గ్రామానికి చెందిన మరో ముగ్గురు వార్డు సభ్యులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. తాజాగా కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గోదారి శోభారాణి కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తన కార్యాలయంలో శోభారాణికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తుండటం,నిధుల మంజూరులో ఎలాంటి వివక్షత చూపించకపోవడం వంటి చర్యలు సత్ఫలితాలిస్తున్నాయని,బీఆర్ఎస్ సర్పంచులు కాంగ్రెస్ పార్టీలో చేరుతుండటం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు.కొత్తపల్లి గ్రామ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తానన్నారు.మూడున్నర కోట్ల రూపాయల నిధులతో డ్రైనేజీ, మంచినీటి పథకం పనులను వచ్చే ఏప్రిల్ మాసంలో చేపట్టనున్నట్టు ఎమ్మెల్యే వెల్లడించారు.పార్టీ కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యం పెంచాలని,అలాగే ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సర్పంచ్ శోభారాణిని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొత్తపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు గోదారి తిరుపతి, కవ్వంపల్లి యువ సేన జిల్లా అధ్యక్షుడు నోముల అనిల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం జిల్లా నాయకుడు పోతుగంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కార్పొరేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలపై అవగాహన

కరీంనగర్,మార్చి 24(వాయిస్ టుడే): జిల్లా కేంద్రానికి చెందిన వివేకానంద డిగ్రీ మరియు పీజీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో కరీంనగర్ రూరల్ మండలంలోని నగునూరు గ్రామంలో నిర్వహిస్తున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో నేడు ఐదవ రోజు ఉదయం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎల్లమ్మ గుడి పరిసరాలలో గల పిచ్చి మొక్కలను, చెత్తా చెదారాన్ని తొలగించి శు భ్రపరిచారు.అనంతరం మధ్యాహ్న కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎం.ఎ.సలీం మాట్లాడుతూ కార్పొరేట్ రంగంలో గల విస్తృత ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలను గూర్చి వివరిస్తూ వాటిని సాధించడానికి గల వివిధ నైపుణ్యాల పట్ల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్,ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ ఆర్. గోపి కృష్ణ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డి.సాగర్,బి. మహేష్, ఎన్. శ్రీనివాస్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
బుధవారం 25 మార్చి 2026



## భీమన్నను దర్శించుకున్న ఉమ్మడి కరీంనగర్ విజిలెన్స్ ఎస్పీ

వేములవాడ, మార్చి 24 (వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా విజిలెన్స్ ఎస్పీ శ్రీనివాసరావు కుటుంబ సమేతం గా దర్శించుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా స్వామి వారికి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ మండపం లో అర్చకులు, వేద పండితులు వారికి ఆశీర్వచనం అందజేశారు. ఆలయ ఈవో ఎల్.రమాదేవి స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని వారికి అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు, వేద పండితులు, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజాపాలన చేతకాక పోలీస్ రాజ్యం నడుపుతుంది

### నగర బారాసా అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్




కరీంనగర్,మార్చి 24(వాయిస్ టుడే): రాత్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను ముందు పెట్టీ ప్రజల, ప్రజా ప్రతినిధుల గొంతు నొక్కుతుందని బారాసా నాయకులు అన్నారు. కరీంనగర్ లోని బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి నాయకులు పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ను అర్ధరాత్రి పోలీసులు అరెస్ట్ చేసి కొత్తపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా నగర బారాస అధ్యక్షులు చల్ల హరిశంకర్ పోలీస్ స్టేషన్ కు చేరుకొని బిఆర్ఎస్ నాయకులను పరామర్శించి మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజాపాలన చేతకాక పోలీస్ రాజ్యం తీసుకువచ్చిందని ఆరోపించారు. అసెంబ్లీలో మాజీ మంత్రులు,కేటిఆర్, హరీష్ రావులు ప్రజల పక్షాన అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కేవలం డైవర్షన్ పాలిటిక్స్ నడుపుతున్నారని విమర్శించారు. ప్రతి ఏటా రెండు లక్షల ఉద్యోగాలనుఇస్తానని ఎన్నికల హామీ ఇచ్చి నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడ ఏ సంఘటన జరిగినా కేవలం బారాస నాయకులను అరెస్టు చేయడం దుర్మార్గం అన్నారు. పొన్నం అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకగా బీఆర్ఎస్ పార్టీ ఉన్నందున గొంతు నొక్కే ప్రయత్నం రేవంత్ రెడ్డి సర్కార్ చేస్తున్నదని అన్నారు. అర్థ రాత్రి క్రిమినల్ లా లాగా దొంగల లాగా ఇండ్లలోకి వచ్చి తలుపులు కొట్టి రాత్రులు అరెస్ట్ లు చేసే నీచ సంస్కృతిని బంద్ చేయాలని లేని పక్షంలో ప్రజావ్యతిరేకత ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. మీ ఈ కవ్వింపు చర్యలకు భయపడేది లేదని అడుగడుగునా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని పునరుద్ఘాటించారు. ఇలాంటి చర్యలు పురావృతం ఐతే జిల్లా బారస తరపున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బారాస నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్,శాతవాహన యూనివర్సిటీ బిఆర్ఎస్వి ఇంచార్జి చుక్క శ్రీనివాస్, బిఆర్ఎస్వీ నగర అధ్యక్షులు బొంకూరి మోహన్, కార్పొరేటర్ గడ్డి ప్రదీప్ యాదవ్, బారస కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ యువత ప్రధాన కార్యదర్శి గంగాధర చందు,గణేష్, దినేష్,సతీష్,నాయకులు పాల్గొన్నారు.

## శృంగేరి జగద్గురు శ్రీ భారతీ తీర్థ మహాస్వామి 76వ జన్మదినోత్సవం సందర్భంగా గురు వందనం



వేములవాడ, మార్చి 24 (వాయిస్ టుడే) దక్షిణా మ్నాయ జగద్గురు శృంగేరి శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహా స్వామి వారి 76వ జన్మ దినోత్సవం ను పురస్కరించు కొని, వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పక్షాన గురువందనం సమర్పించారు. ఈ సందర్భం గా దేవస్థానం తరఫున చంద్రగిరి శరత్ కుమార్ ఉప ప్రధాన అర్చకులు, మామిడిపల్లి శరత్ శర్మ అర్చకులు పాల్గొని జగద్గురువులకు భక్తిపూర్వకంగా గురువందనం సమర్పించారు. ఈ కార్యక్రమం భక్తి శ్రద్ధ ల మధ్య నిర్వహించబడింది.



## బీసీల వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ పార్టీ..

### బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ దిష్టిబొమ్మ దగ్ధం

కాజీపేట,వాయిస్ టుడే: బీసీ ల వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని..రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ వ్యతిరేకి అని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. మంగళవారం కాజీపేటలో 47 డివిజన్ అధ్యక్షులు దువ్వ కనకరాజు,62వ డివిజన్ అధ్యక్షులు పాలడుగుల శివకుమార్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధంచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్ మరియు బీఆర్ఎస్ రైతు సమన్వయ కమిటీ మెంబర్ సుంచు కృష్ణ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలక్షన్ల ముందు కామారెడ్డి సభలో బీసీల డిక్లరేషన్ అని, ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు బీసీలకు కేటాయిస్తానని,బీసీ కులవృత్తులను ప్రోత్సహిస్తామని కల్లిబొల్లి మాటలు చెప్పి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి బడ్జెట్ లో బీసీ ఎంబీసీ కార్పొరేషన్లకు మరియు వివిధ కుల సమైక్య ఫెడరేషన్లకు కేటాయిస్తున్న నిధులలో ఒక్క రూపాయి ఖర్చు చేయలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎం.డి అఫ్జల్, సుంచు అశోక్,ఎండి హుస్సేన్,సిరిమల దశరథం,బొలికొండ యాదగిరి,శృంగారపు బిక్షపతి, కొత్త మల్లేష్, దువ్వ నరేష్,వా.ఖ మహమూద్,ఎం.డి జుబేర్ పాలడుగుల రామస్వామి, తేలు సారంగపాణి, పానుగంటి శ్రీధర్, శ్రీకాంతచారి, కోటేశ్వరరావు,పెద్దిరాజు,ఆదిత్య,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ బస్సులను RTCలకే ఇచ్చి ఆర్టీసీని బలోపేతం చేయాలి

## 2డిపో ఎదుట CITU ధర్నా



కరీంనగర్,మార్చి 24(వాయిస్ టుడే): కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎంవి యాక్టివ్ 2019 మరియు విద్యుత్ బస్సుల విధానం వల్ల ఆర్టీసీలు తీవ్రమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నాయని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఉప్పునూటి శ్రీనివాస్ అన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ బస్సుల వల్ల ఆర్టీసీలో ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలు మాత్రమే ఆర్టీసీలో మిగిలే పరిస్థితి ఉంటుంది. విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేసి విద్యుత్ బస్సులో కొనుగోలు నిర్వహణ ఆపరేషన్ అన్ని ఆర్టీసీనే చర్యలు తీసుకోవాలని ఆర్టీసీల ఆదాయానికి ఖర్చుకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రభుత్వాలు రియంబర్స్ చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తూ డిపో ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ బస్సులో పథకాలన్నీ గ్రాస్ కాస్ట్ కాంట్రాక్టు పద్ధతిలో కొనుగోలు చేసి ఆర్టీసీ ఎటువంటి పాత్ర లేకుండా విద్యుత్ బస్సులో నడిచిన నడవకుండా ఆర్టీసీ డబ్బులు చెల్లించే విధంగా ఈ కాంట్రాక్టు విధానం తీసుకురావడం జరిగింది. ఈ విధానం వల్ల ఆర్టీసీకి ప్రతి రోజుకు 50 లక్షల ప్రజలపై భారం పడుతున్నది. సంవత్సరానికి రూ.182 కోట్లు ఖర్చు అవుతుంది. భవిష్యత్తులో మరింత భారం పెరుగుతున్నది. విద్యుత్ బస్సులో స్కీమ్ అమల్లో ఆర్టీసీ ఇలాంటి ప్రాథమిక లేకుండా చేసి కేవలం ప్రైవేట్ పెట్టుకోవాలి. లాభాల గ్యారెంటీ చేయడంతో పాటు మొత్తం ప్రైవేట్ వారికి అప్పగించడాన్ని సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. విద్యుత్ బస్సులకు విద్యుత్ సబ్ స్టేషన్లు మౌలిక వసతులు కల్పన పేరుతో ఆర్టీసీలకు ఉన్న భూములను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం జరుగుతున్నది. కరీంనగర్లో కొంత భూమి ప్రైవేట్ కంపెనీలకు అప్పగించిన చరిత్ర కూడా ఉన్నది. భూమి ఏ పేరుతో ప్రైవేట్ వారి చేతిలో పోయిన భవిష్యత్తులో ప్రజల అవసరాలు మేరకు ఆర్టీసీని విస్తరించడం గాని బలపత్రం చేయడం గాని కొత్త బస్సు డిపో ఏర్పాటు చేయడం సాధ్యం కాదు. 33 లక్షలకి వచ్చేకొత్త బస్సు స్థానంలో కోటి రూపాయలు ఖర్చుపెట్టి విద్యుత్ బస్సు కొనుగోలు చేస్తున్నారు. ఒక విద్యుత్ బస్సు కొనుగోలు చేస్తే 35 లక్షల రూపాయల సబ్సిడీ ప్రైవేట్ కంపెనీలకు అప్పగించడం జరుగుతుంది. విద్యుత్ బస్సుల ప్రవేశం వల్ల డ్రైవర్లు మెకానికులు ఉద్యోగులు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఉంటుంది. కండక్టర్లు కూడా ఉద్యోగాల కోల్పోయే ప్రమాదం ఉంది. ఆర్టీసీ ఆదాయం పెరిగిన విద్యుత్ బస్సులకు చెల్లించేది ఎక్కువగా ఉన్నందున తీవ్ర సంక్షేమంలో ఆర్టీసీకి వెళుతుంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వ విద్యుత్ బస్సుల విధానంలో మార్పు చేయాలి. జిసిసి పద్ధతిని రద్దు చేయాలి. ప్రైవేట్ సంస్థలకు ఇస్తున్న అన్ని సబ్సిడీలను ఆర్టీసీలకు ఇవ్వాలి. ఆర్టీసీ నేరుగా విద్యుత్ బస్సులు నడిపించాలి బడ్జెట్లో నిధులు కేటాయింపు చేయాలి. ఆర్టిసి బస్సులు ఆపరేషన్ ఖర్చుకు ఆదాయానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రభుత్వాలు రియంబర్స్ ఆర్టీసీకి ఇవ్వాలి విద్యుత్ బస్సులో బాడీ ఫ్యాబ్రికేషన్ ఆర్టీసీ వర్క్ షాప్ లలో చేయించాలి అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలి ప్రజల అవసరాలను మేరకు బస్సుల సంఖ్యను పెంచాలి. పీఎంఈ డ్రైవర్ పథకంలో వస్తున్న సబ్సిడీని ఆర్టీసీ చేసే మెట్రో ఫిట్మెంట్ బస్సులో కూడా వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల రమేష్,జిల్లా కోశాధికారి జి రాజేశం,జిల్లా సహాయ కార్యదర్శిలు పున్నం రవి,కొప్పుల శంకర్,నగర కన్వీనర్ పుల్లెల మల్లయ్య,జిల్లా కమిటీ సభ్యులు పిల్లి రవి,వల్లూరి కిషోర్,రాజన్న, తిండిగాల సతీష్,శంకర్ పాల్గొన్నారు.



## సహారా ఇండియా గ్రూప్ కంపెనీల డిపాజిట్ చేసిన వారందరికీ ఎలాంటి షరతులు లేకుండా వెంటనే డబ్బులు అందించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ డిమాండ్

సిరిసిల్ల, మార్చి 24 (వాయిస్ టుడే) సహారా ఇండియా గ్రూప్ కంపెనీ లో డబ్బులు డిపాజిట్ చేసిన వారందరికీ ప్రభుత్వం వెంటనే ఎలాంటి షరతులు లేకుండా వెంటనే డబ్బులు అందించాలని డిమాండ్ తో మంగళవారం రోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సహారా బాధితుల తో కలిసి సిరిసిల్ల ఆర్డిఓ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి ఆర్డిఓ ద్వారా ప్రభుత్వానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ మాట్లాడుతూ.. సహారా ఇండియా గ్రూప్ కంపెనీ లో అవసరాలకు ఉపయోగపడతాయని, అధిక వడ్డీ వస్తుందని కోట్లాదిమంది ప్రజలు డబ్బులు వివిధ పద్ధతులలో పొదుపు చేసుకోవడం జరిగిందపోయారన్నారు. 2023 నవంబర్ నెల లో సహారా గ్రూప్ అధినేత సుబ్రతా రాయ్ మరణించిన తర్వాత కంపెనీ మూత పడటం తో డబ్బులు డిపాజిట్ చేసిన గడువు ముగిసిన తర్వాత కూడా డిపాజిటర్లకు డబ్బులు చెల్లించకపోవడంతో కోర్టులో కేసు వేయగా సుప్రీంకోర్టు 2023 మార్చి 29వ తేదీన ఈ కంపెనీని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ఆట్టి కంపెనీ యొక్క ఆస్తులను జప్తు చేసి ఒక సంస్థ ద్వారా డబ్బులు జమ చేసిన వారందరికీ ఒక సంవత్సరం లోపు చెల్లించాలని ఆదేశించడం జరిగిందని అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం బాధితులు డిపాజిట్ డిపాజిట్ చేసిన డబ్బులు ఇవ్వకుండా అనేక నిబంధనలు , షరతులు పెడుతూ 2023 మార్చి నెలలోపు పూర్తయిన అదే విధంగా 10 వేల నుండి 50 వేల లోపు ఉన్నటువంటి వారికి మాత్రమే డబ్బులు చెల్లిస్తూ మిగతా వారందరికీ అన్యాయం చేస్తుందని డబ్బులు డిపాజిట్ చేసిన వారందరూ సహారా ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి విసిగి వేసారి పోయారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా డబ్బులు డిపాజిట్ చేసిన వారందరికీ వెంటనే అందించాలని లేకుంటే రాబోయే రోజుల్లో సహారా బాధితు లందరితో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జవ్వాజి విమల, కోడం రమణ, సిపిఎం నాయకులు ఆడెపు రజిత, సందుపట్ల పోచమల్లు, గోవర్ధన్ సహారా బాధితులు బొడ్డు వీరేశం, నందం, లక్ష్మీపతి, నరేష్, సదానందం, కవిత, సుజాత, లక్ష్మి , లావణ్య పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను ప్రారంభించిన మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్,మార్చి 24(వాయిస్ టుడే): నగరపాలక సంస్థ అభివృద్ధిలో భాగంగా నగర మేయర్ కోలగాని శ్రీనివాస్ నగరంలో పర్యటించారు. 44 వ డివిజన్ సప్తగిరి కాలని కస్తూరిబా గాంధీ ప్రభుత్వ పాఠశాలలో స్థానిక కార్పొరేటర్ చాడగొండ కవిత బుచ్చిరెడ్డితో కలసి 38 లక్షల నాబార్డ్ నిధులతో సైన్సు ల్యాబ్ భవన నిర్మాణానికి నగర మేయర్ కోలగాని శ్రీనివాస్ భూమి పూజ చేయడం జరిగింది అనంతరం 49 వ డివిజన్ ఏన్నం లక్ష్మీ ప్రకాష్ కార్పొరేటర్ గారి అద్వర్యంలో భాగ్య నగర్ కాలనీలో 15 వ ఆర్థిక సంఘం 4 లక్షల నిధులతో మంచి నీటి సరఫరా పైపులైన్ అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బండ రమణా రెడ్డి,కర్రె పద్మ అనిల్,గాజ రామ శివరాం,డీఈ శ్రీనివాస్,ఏఈలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## "దేశభక్తి"ని చాటిన ఏవివి వాకర్లు

### - దురంధర్ - 2 చిత్రాన్ని వీక్షించిన ఏవివి వాకర్లు




వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 24 : ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడం కోసం నిత్యం నడక, వ్యాయామం చేయడం మాత్రమే కాదు వైద్య శిబిరాలు, గో పూజలు, హోమాలు, దేవ దేవుల కళ్యాణాలు, సాంప్రదాయ వేడుకలు నిర్వహిస్తూ సమాజం లోని అన్ని సంఘాలకు ఆదర్శంగా నిలుస్తోంది ఏవివి వాకర్స్ అసోసియేషన్. ప్రస్తుతం మరో అడుగు ముందుకేసి గత 5 రోజుల క్రితం ప్రపంచ వ్యాప్తంగా విడుదలై బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తున్న దురంధర్ - 2 చిత్రాన్ని మంగళవారం 60 మంది వాకర్లు సమిష్టిగా వీక్షించి తమ దేశభక్తిని మూకుమ్మడిగా మరోమారు చాటుకున్నార ఏవివి వాకర్లు వరంగల్ నగరంలోని జెమిని థియేటర్ లో మంగళవారం సాయంత్రం ఫస్ట్ షో దురంధర్ -2 తెలుగు వర్షన్ వీక్షించిన ఏవివి వాకర్లు సినిమా మధ్యలో "భారత్ మాతాకీ జై !", జై భారత్.. జై హింద్!! అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దురంధర్ 1, దురంధర్ 2 సినిమాలను ప్రతీ భారతీయుడు తప్పక చూడాలని, తమ కుటుంబ సభ్యులకు, పిల్లలకు చూపించాలనీ కోరారు. దేశం కోసం, ధర్మం కోసం సమిష్టిగా ప్రతీ ఒక్కరూ నడుము కట్టి ముందుకు సాగాలని ప్రతిజ్ఞ చేశారు. భావితరాలకు మన భారతదేశ గొప్పతనాన్ని తెలియచేయాలని ఏవివి వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఏవివి వాకర్స్ ప్రతినిధులు ఎం.హరిప్రసాద్, ఆర్.మనోహర్, ఎం.సుధాకర్, పి.విశ్వప్రసాద్, పి.ధనుంజయ, వేణు, దివ్వెల పూర్ణ, బి.గోపి, జంపన్న, డి.శ్యామ్, లక్ష్మణ్, కె.రవి, నాగేశ్వర్ రావు, సంపత్, కరుణాకర్, రాజ్ కుమార్, శ్రీనివాస్, శ్రీకాంత్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామనవమి ఉత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

తొర్రూరు, మార్చి 24 వాయిస్ టుడే : తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీరామనవమి ఉత్సవాల కరపత్రాన్ని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించా రు . ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పాటిమీద ఉన్న శ్రీ సీతారామ మందిరం వద్ద తన ఆధ్వర్యంలో శ్రీ సీతారా మ కళ్యాణ వసంత నవరాత్ర త్రయహ్నిక మహోత్సవాలు బుధవారం , గురువారం, శుక్రవారం మూడు రోజులు నిర్వహించనున్నామని, తెలిపారు. 25 బుధవారం రోజున ఉదయం ముత్తైదువు లచే పసుపు కొట్టే కార్యక్రమం అనంతరం విశ్వక్సేన పూజ కలశస్థాపన సాయంత్రం సౌందర్యలహరి సమూహము తొర్రూరు వారిచే సౌందర్యల హరి పారాయణం అనంతరం విష్ణు సహస్రనామ పారాయ ణం ,గురువారం ఉదయం స్వామి వారి కళ్యాణ తలంబ్రాలు కలుపుట మధ్యాహ్న సాయంత్రం పూజ తోపాటు వికాసతరంగిణి తొర్రూరు వారిచే విష్ణు సహస్రనామం పారాయణం, అనంతరం సుందర సత్సంగ్ వారిచే భజన, ఏర్పాటు చేశామని చెప్పారు . శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాలను ఘనంగా కన్నుల పండుగ నిర్వహిస్తున్నామని, శుక్రవారం ఉదయం 6 గం.కు ప్రాత: కాల పూజ ,9 గం.లకు ఎదుర్కోలు, రామ మందిరం నుండి మంగళ వాయిద్యాలతో ఉత్సవ మూర్తుల సమేతంగా బయలు దేరి 10 గం.కు శివాలయం వద్ద కార్యక్రమం అనంతరం శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహిస్తున్నామని అన్నారు. కల్యాణం అనంతరం క్యూ లైన్ లో స్వామివారి అక్షింతలు తీర్థప్రసాద వితరణ సాయంత్రం హోమము పూర్ణాహుతి అనంతరం శ్రీ సీతారామచంద్రమూర్తి పరిపాల సమేతంగా పట్టణ వీధుల్లో శోభాయాత్ర ఘనంగా నిర్వహిస్తున్నామని అన్ని వ్యాపార వర్గాల సోదరులు సభ్యులు, భక్తులు అధికంగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేస్తూ, శ్రీ సీతారామచంద్ర కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ చక్రపాణి చలువాది సత్యనారాయణ , ప్రధాన కార్యదర్శి తల్లాడ హీరాధార్ ఇతర కమిటీ సభ్యులు మచ్చ లక్ష్మయ్య, గోపారపు చంద్రమౌళి, శ్రీనివాస్ రావు, ఇమ్మడి రాంబాబు , రేగూరి శ్రీనివాస్ , శ్రీధర్, చిదురాల రవి బోనగిరి వెంకన్న , చిత్రపు పురుషోత్తం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**